
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
బుధవారం 9 ఆగస్టు 2017



'మిషన్ భగీరథ'ను పరిశీలించిన ఐఏఎస్ అధికారుల బృందం



గజ్వేల్ మండలం కోమటిబండ గుట్టపై మిషన్‌భగీరథ నీటి సరఫరాను పరిశీలిస్తున్న ఐఏఎస్‌ల బృందం

5

'ఈ-పాస్'తోనే రేషన్ సరుకులు సరఫరా

• జాయింట్ కలెక్టర్ పద్మాకర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జేసీ పద్మాకర్, అధికారులు

4



సీఎం చిత్రపటాన్ని దహనం చేయడానికి యత్నిస్తున్న నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు


5

మాజీ ఎంపీ 'పొన్నం' అరెస్టుకు నిరసనగా హుస్నాబాద్‌లో రాస్తారోకో



పైకిరాని పాతాళగంగ

• జిల్లాలో కానరాని వర్షాలు
• నెలరోజుల్లోనే అడుగంటిన భూగర్భజలాలు
• సగటున 14మీటర్ల లోతులో జలం
• బావులు, బోర్లున్నా ఫలితం అంతంతే
• నీటివసతి లేని రైతుల పరిస్థితి దయనీయం
• కరువుఛాయలతో రైతన్న ఆందోళన



వర్షాలు లేక జిల్లాపై కరువుఛాయలు కమ్ముకున్నాయి. మేఘావృతమై ఊరిస్తున్న ఆకాశం నుంచి నీటిచుక్క కూడా కరువైంది. సాగుచేసిన పంటలన్నీ కీలకదశలో ఉన్నాయి. ప్రతిసారి ఈ పరిస్థితుల నుంచి భూగర్భ జలాలే గట్టెక్కిస్తాయి. బావులు, బోర్ల ద్వారా పాతాళగంగను పైకితెచ్చి పంటలకు పారిస్తుంటారు. కానీ ఇప్పుడు వర్షాలు లేక పాతాళంలోనూ నీళ్లు అడుగంటాయి. ఇక నీటి వసతి లేని రైతులపరిస్థితి మరింత దయనీయంగా మారింది.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట

5

'ప్రేమనిలయం' నిర్వాహకుడిని చితకబాదిన విద్యార్థులు

• లైంగికంగా వేధిస్తున్నాడని ఆగ్రహం
• విచారిస్తున్న జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారులు

4 లో



ప్రభాకర్‌ను చితకబాదుతున్న విద్యార్థిని

ప్రభాకర్

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికుల అర్ధనగ్న నిరసన



తమ డిమాండ్ల సాధనకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారానికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించాలని ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా సర్కారు పట్టించుకోవడం లేదంటూ తొగుట మండలం తుక్కాపూర్ ఎస్‌పీఎం సెంటర్ వద్ద అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలియజేశారు.

ఇంటర్వ్యూ



ఇంత నిరంకుశత్వం ఎప్పుడూ చూడలేదు

• ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి

నర్సాపూర్: ఇంతటి నిరంకుశ పాలన గతంలో ఎప్పుడూ చూడలేదని, మంత్రిని కలిసి ప్రజల సమస్యలు విన్నవించుకోకుండా నిర్బంధించి అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమని మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

మిమ్మల్ని ముందస్తు అరెస్టు చేయడానికి కారణం ఏమిటి ?

మంత్రి హరీశ్‌రావు నర్సాపూర్‌కు రాఖీ పౌర్ణమి నాడు వస్తున్నందున పట్టాలు పొందిన లబ్ధిదారులతో కలిసి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి వారికి న్యాయం చేయాలని కోరడానికి వెళ్తామంటే అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం దారుణం.

ఆ పట్టాలన్నీ అనర్హులు, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చారని టీఆర్ఎస్ నాయకులు అంటున్నారు?

అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఆర్డీవోతో పాటు ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది అంతా కలిసి వారిని ఎంపిక చేశారు. ఇప్పుడు టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇప్పటి అధికారులు ఎలా అనర్హులుగా ప్రకటిస్తున్నారో అర్థం కావడం లేదు. లబ్ధిదారుల ఎంపికలో మేము జోక్యం చేసుకోలేదు.

కాంగ్రెస్ హయాంలో ఇళ్ల పట్టాలు ఎన్నిచ్చారు?

నర్సాపూర్‌లో 2013 సంవత్సరంలో 1370 పట్టాలిచ్చాం.

ప్రస్తుతం అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇస్తామంటున్నారా?

డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ కాంగ్రెస్ పట్టాలిచ్చిన వారికి అదే స్థలం కేటాయించి, కొత్త లబ్ధిదారులకు మరోచోట నిర్మించాలనేదే మా ప్రధాన డిమాండ్.

లోకాయుక్తనే అనర్హులకు పట్టాలిచ్చారని పేర్కొందని టీఆర్ఎస్ వాదన?

టీఆర్ఎస్ నాయకులు తప్పుడు సమాచారంతో లోకాయుక్తను ఆశ్రయించారు. ఇప్పటి అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగి తప్పుడు నివేదికలు ఇచ్చారు.

అప్పుడు పట్టాలిచ్చిన వారిలో అర్హులకు ఇస్తామంటున్నారు ?

టీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే 1370 ఇళ్ల పట్టాల్లో అనర్హులు ఎవరో.. అందులో కాంగ్రెస్ వారు ఎవరో దమ్ముంటే బయటపెట్టాలి. కేవలం వారి రాజకీయ ప్రయోజనాల కోసం టీఆర్ఎస్ నాయకులు ఈ విధంగా చేస్తున్నారు.

మీరే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అధికార పార్టీ నాయకుల ఆరోపణ?

టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లయింది. ఇప్పటి వరకు వారు నియోజకవర్గానికి ప్రత్యేకంగా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పమనండి. కాంగ్రెస్ హయాంలో మంజూరైన నిధులతో నిర్మించిన వందపడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల తదితర వాటిని తాము చేశామంటు చెప్పుకుంటున్నారు. నర్సాపూర్ తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి కూడా నిధులు నా హయాంలో మంజూరైనా ప్రజాప్రతినిధులు భవనం నిర్మించలేకపోతున్నారు.

నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితి ఏవిధంగా ఉంది ?

చాలా బలంగా ఉంది. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు ఎందరో ఉన్నారు.

జిల్లాలో కాంగ్రెస్ పరిస్థితి?

టీఆర్ఎస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చిందే తప్ప ఎన్నికల హామీ ఒక్కటి కూడా అమలు కావడంలేదు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం. టీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ అన్ని నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై పోరాడుతోంది.

బొప్పాయితో బోలెడు లాభాలు

• 15 ఏళ్లుగా సాగు చేస్తున్న గుండప్ప • తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి • ప్రోత్సాహం కోసం ఎదురు చూపు

వ్యవసాయం చేయడమంటేనే ఏటికి ఎదురీదడం అన్నట్లుగా పరిస్థితులు మారుతున్న ఈ రోజుల్లో 15 ఏళ్ల నుంచి బొప్పాయి తోటను సాగు చేస్తూ రైతులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు కంగ్టి మండలంలోని భీంరా గ్రామానికి చెందిన మాలేకర్ గుండప్ప - కంగ్టి



కంగ్టి మండలంలోని భీంరా గ్రామానికి చెందిన మాలేకర్ గుండప్ప బొప్పాయిపై మక్కువతో 15 సంవత్సరాలుగా సాగు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. మండలంలో సాగవుతున్న బొప్పాయి తోట ఇదొక్కటే కావడంతో లాభాలు సైతం బాగానే వస్తున్నాయంటున్నాడు. సదరు రైతు మార్కెట్లో లభిస్తున్న ప్రతి పండు రసాయనాల వాడకంతో కలుషితమౌతున్న ఈ రోజుల్లో ప్రకృతి సిద్ధంగా కాసిన ఫలాలనే ప్రతిరోజూ కోస్తూ సమీప మార్కెట్లలో అమ్ముతుండడంతో ఆయన అమ్మే బొప్పాయి పండ్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతుంటాయి. గుండప్ప తనకున్న ఐదెకరాల్లో ఒక ఎకరా బొప్పాయి సాగు చేయగా మరో ఎకరాలో వంకాయ, మిరప ఇతర కూరగాయలు సాగు చేస్తున్నాడు. బొప్పాయితో మంచి దిగుబడులు సాధించేందుకు గుండప్ప మహారాష్ట్రలోని పుణె నుంచి నాణ్యమైన విత్తనాలను పోస్టు ద్వారా తెప్పించుకుంటాడు. గుండప్పపై పుణేలోని విత్తన వ్యాపారులకు పూర్తిగా నమ్మకం పెరగడంతో ఆయన కోరిన వెంటనే వారు విత్తనాలను పోస్టు ద్వారా పంపిస్తుంటారు. రూ.4 వేలకు తులం చొప్పున బొప్పాయి విత్తనాలు లభిస్తుండడంతో 2 నుంచి 3 తులాలు విత్తనాలు తెప్పించుకుని ఎకరాలో నాటుతుంటాడు. ఒక తులానికి 3 వందల విత్తనాలు లభిస్తుండడంతో ఎకరాకు 7 వందల విత్తనాలు నాటుతున్నాడు. 5 నెలల అనంతరం అంతర పంటలుగా స్వల్పకాలంలో చేతికొచ్చే టమాట, వంకాయ వంటి కూరగాయలు సాగు చేసి బొప్పాయికి అవసరమయ్యే పెట్టుబడిని వీటి ద్వారానే పొందుతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. నాటిన ఏడాదికి కాతకు వచ్చే బొప్పాయి ప్రతి మూడు నెలలకోమారు రసాయన ఎరువులు వేస్తున్నాడు. ఇలా ఒక సారి నాటిన బొప్పాయి చెట్టు 3 సంవత్సరాల వరకు ఫలాలనిస్తుందని రైతు గుండప్ప తెలిపాడు. తక్కువ పెట్టుబడితో బొప్పాయిలో అధిక లాభాలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నాడు. ఒక్కో చెట్టుకు 2 వందల నుంచి 3 వందల వరకు కాయలు కాస్తుంటాయని పరిస్థితులను బట్టి కిలో బొప్పాయిని రూ.20 నుంచి రూ. 30 వరకు విక్రయిస్తానని ఆయన అన్నారు. విత్తనాలు నాటడంతో మొదలుకొని నీరు పెట్టడం, కలుపు తీయడం, చివరకు కోసిన బొప్పాయి పండ్లను స్వంత ఆటోలో మార్కెట్లకు తరలించి విక్రయించడం గుండప్ప కుటుంబీకులే చేస్తుండడం విశేషం. ఇలా పండిన పండ్లను ఏ రోజు మార్కెట్‌కు వెళ్లాల్సి ఉంటే అదే రోజు తాజా పండ్లను తెంపి తరలిస్తుంటాడు. కంగ్టితో పాటు తడ్కల్, పిట్లం, నారాయణఖేడ్, ఔరాద్, జమ్గి మార్కెట్లలో అమ్ముతుంటాడు. బొప్పాయిపై నమ్మకంతో 15 ఏళ్లుగా లాభాలు గడిస్తున్నాడు గుండప్ప.

ప్రభుత్వ సహాయం అందడం లేదు



పండ్లతోటలు సాగు చేస్తే సర్కారు సబ్సిడీ ఇస్తదని విన్నాకాని నాకు ఇప్పటి వరకు ఎలాంటి సాయం అందలేదు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి పరికరాలు కూడా నాకు అందలేదు. చదువుకోని నాకు డబ్బులు కడితే అధికారులు డ్రిప్ ఇస్తారో లేక సతాయిస్తారోనని భయపడి దరఖాస్తు పెట్టలేదు. దీంతో కష్టమైనా నేనే పారతో నీరు పారబెడుతున్నాను. సర్కారు సాయం చేస్తే బొప్పాయి తోట మరింత ఎక్కువగా సాగు చేసుకుంటా.

- గుండప్ప





బొప్పాయి చెట్లకు ఏపుగా కాసిన కాయలు, తోట పక్కనే గుండప్ప సాగు చేస్తున్న మిరప, సోయా పంటలు

ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

• తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి భీంరావు

ఉద్యోగపర్వం



ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లతో ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. వాటికి అనుగుణంగా ప్రభుత్వాసుపత్రుల్లో నర్సింగ్, సహాయ సిబ్బందిని అదనంగా నియమించాలి. ప్రభుత్వాసుత్రుల్లోని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలి. ఆసుపత్రులకు వస్తున్న రోగుల సంఖ్యను బట్టి పడకల సంఖ్యను పెంచాలి. ఆస్పత్రుల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేయాలి.

- సదాశివపేట రూరల్

తులసి చెట్టుకు పూజ చేస్తే అన్నీ శుభాలే

• పురోహితులు కృష్ణశర్మ

భక్తి



ఉదయం నిద్ర నుంచి లేచిన వెంటనే ముందుగా తులసి చెట్టును చూస్తే ముల్లోకాల్లోని సకల తీర్థాలను దర్శించిన పుణ్యం కలుగుతుంది. తులసి చెట్టు మనుషులను, ఇంటి వాతావరణాన్ని పవిత్రంగా చేస్తుంది. ఈ చెట్టు ఎంతో పుణ్యఫలం ప్రసాదిస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలుగజేస్తుంది. తులసి కోటను లేదా చెట్టును ప్రతినిత్యం భక్తి శ్రద్ధలతో పూజించి నీళ్లుపోయాలి. ప్రదక్షిణ చేసి నమస్కరించాలి. తద్వారా అశుభాలన్నీ తొలగి సకలశుభాలు చేకూరుతాయి. మనోభీష్టాలన్నీ నెరవేరతాయి. తులసి వనాన్ని కలిగిన ఇల్లు పుణ్యతీర్థంతో సమానమైనదని అనేక పురాణాలు, శాస్త్రాల్లో పేర్కొనబడింది. తులసి పూజ ముఖ్యంగా స్త్రీలకు సుఖసౌభాగ్యాలను కలిగిస్తుంది. ఉదయం, సాయంకాలం తులసి కోట వద్ద దీపారాధన చేయడం వల్ల మిక్కిలి మంగళప్రదంగా ఉంటుంది. ఇంటి ఆవరణలో తులసి చెట్టు ఉంటే చాలు క్షుద్రశక్తుల ప్రయోగాలు కూడా నీరుగారిపోతాయి.

- సంగారెడ్డి

ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?

● శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతున్న చేర్యాల పెద్దమ్మగడ్డ జడ్పీఎస్ఎస్
● మంత్రి హరీశ్‌రావు ప్రకటించిన నిధుల మంజూరుకు గ్రహణం
● దశాబ్దాల క్రితం నిర్మించిన గదుల్లోనే తరగతులు
● భయాందళోనలో విద్యార్థులు




శిథిలావస్థకు చేరిన చేర్యాల పెద్దమ్మగడ్డ జడ్పీఎస్ఎస్, నేల కూలిన తరగతి గది పైకప్పు

చేర్యాల: చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మగడ్డ జడ్పీఎస్ఎస్ పాఠశాలలోని 7తరగతి గదిపైకప్పు మంగళవారం ఉదయం నేల కూలింది. దశాబ్ధాల క్రితం నిర్మించిన భవనం పూర్తి శిథిలావస్తకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. రోజు వారీలాగే విద్యార్థులు ప్రార్థనలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా గది పైకప్పు నేలకూలింది. విద్యార్థులెవరూ గదిలో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొనసాగిన సమయంలో పాఠశాల భవనం కూల్చి వేయాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. కానీ ప్రత్యామ్నాయ భవనం లేకపోవడంతో విధిలేని పరిసితుల నడుమ విద్యార్థులకు విద్యాభ్యాసం చేస్తున్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం సిద్దిపేటలో విలీనమవడంతో నూతన భవన నిర్మాణంపై విద్యార్థుల తల్లితండ్రులకు, స్థానికులకు ఆశలు చిగురించాయి. మంత్రి హరీశ్‌రావు 3నెలల క్రితం చేర్యాలలో పర్యటించి రూ.1కోటితో జడ్పీఎస్ఎస్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ప్రకటించారు. ఈ విషయమై సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో జాప్యం వహిస్తుండటంతో పాఠశాలకు పట్టిన గ్రహణం వీడటంలేదు. కొన్నాళ్ల క్రితం కురిసిన వర్షం కారణంగా తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఫర్నిచర్ కాలిపోగా, ప్రస్తుతం పైకప్పు నేల రాలుతుండటంతో రానున్న రోజుల్లో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లితండ్రులు భయపడుతున్నారు. నిధుల మంజూరులో అధికారులు ప్రత్యేక చొరవ చూపి నూతన భవనాన్ని ఏర్పాటుచేయాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు.



సిద్దిపేట కాలేజీపై పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

● తెలంగాణ ఉద్యమ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేటలో నెలకొల్పుతున్న మెడికల్ కాలేజీని పరోక్షంగా వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఉద్యమ సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని సమితి అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ, సిద్దిపేట భౌగోళిక సానుకూల అంశాలను దృష్టిలో ఉంచుకొనే ఇక్కడ అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడంలో భాగంగానే మెడికల్ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదన్నారు. సమైక్య రాష్ట్రంలో పోతిరెడ్డిపాడుకు అన్యాయం చేసినపుడు దీక్షలు చేయని పొన్నం సిద్దిపేట అభివృద్ధికి అడ్డుపడడం సబబు కాదన్నారు. ఆయనవెంట మహేష్, రుషి ఉన్నారు.

బేగంపేటలో విరిగిన స్తంభం.. తప్పిన ప్రమాదం

● కాలం చెల్లిన స్తంభాలను తొలగించని అధికారులు



నేలకొరిగిన స్తంభం

మిరుదొడ్డి: మిరుదొడ్డి మండలం భూంపల్లి మధిర గ్రామమైన బేగంపేటలో మంగళవారం విద్యుత్ స్తంభం విరిగి నేలపై పడింది. సమీపంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. మంగళవారం తెల్లవారుజా మున కరెంట్ స్తంభం కిందపడితే అధికారులు ఆలస్యంగా స్పందించి విద్యుత్ తీగలను తొలగించారు. మండల విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే స్తంభాలు నేలకొరుగుతున్నాయని పలువురు అంటున్నారు. గ్రామంలో చాలాచోట్ల విద్యుత్ స్తంభాలు వంగి ఉన్నాయి. స్తంభాల కాలపరిమితిని బట్టి తొలగించాలనే నిబంధలను ఇక్కడి అధికారులు మరిచిపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చెట్ల కొమ్మలకు విద్యుత్ తీగలు తగిలిన కూడా కొమ్మలను తొలగించకుండా అధికారులు కాంట్రాక్టర్ల ముడుపులతో నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలొ స్తున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికా రులు స్పందించి కాలం చెల్లిన స్తంభా లను తొలగించి వాటి స్థానంలో నూతనంగా స్తంభాలను ఏర్పాటుచేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. అధికారుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.

'గ్యాస్ డోర్ డెలివరీ ఓ దందా' పై జిల్లాలో విస్తృత చర్చ

● అక్రమార్జనను అరికట్టాలని ప్రజల విజ్ఞప్తి

గజ్వేల్ అర్బన్: 'గ్యాస్ డోర్ డెలివరీ ఓ దందా' అనే శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై గజ్వేల్ మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. డోర్ డెలివరీ పేరిట బిల్లులో వచ్చిన మొత్తాన్ని మింగేస్తూ కొన్నాళ్లుగా డెలివరీ బాయ్‌లకు వసూలు చేసుకొమ్మని చెబుతూ ఏజెన్సీలు దోపి డీకి దిగుతున్నాయి. ఈ విషయంపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై స్పందించిన వినియోగదారులు అక్రమ వసూళ్లకు దిగుతున్న ఏజెన్సీల నిర్వాహకుల ఆగడాలు అరికట్టాలని పౌరసరఫరాశాఖను కోరుతున్నారు.

ఎమ్మెల్యే కాన్వాయ్‌లో గాయపడిన మహిళ మృతి

అక్కన్నపేట: ఈ నెల 1న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఎస్కార్ట్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకటమ్మ(50) వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. వెంకటమ్మ మరిది రమేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజాఫంట్ నాయకుడు వీరన్న యాదవ్ కోరారు.

ప్రమీలకు హిందీలో డాక్టరేట్



బానోతు ప్రమీల

హుస్నాబాద్: అక్కన్నపేట మండలం మోత్కులపల్లి తండాకు చెందిన బానోతు ప్రమీలకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రొఫెసర్ జి.దామోదర్ ఆధ్వర్యంలో 'ఇండియన్ సెన్సిబులిటీ హిందీ పొయెట్రీ ఆఫ్ నిస్సిమ్ ఎజికిల్' అనే పొయెట్రీ మీద జరిపిన పరిశోధనపై ఆమెకు వర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది.

నయీం కేసును మూసేశారా?

● కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొమురయ్య

హుస్నాబాద్: మాఫియా డాన్ నయీం హతమై సంవత్సరం గడిచినా ఆయనకు అండగా నిలిచిన పోలీసు అధికారులు, రాజకీయ నాయకుల వివరాలను బయటపెట్టకపోవడంలో ఆంతర్యమేమిటని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కోహెడ కొమురయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఆయన హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. నయీం ముఠా వెనుక ఉన్న నిజాలు బయట పెట్టకపోవడంతో ఈ కేసును మూసివేశారా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయన్నారు. నిజాలు నిగ్గు తేల్చకపోవడంతో ప్రజాస్వామ్యం పట్ల ప్రభుత్వం విశ్వాసాన్ని తగ్గిస్తుందన్నారు. నయీం డైరీలో ఉన్న వివరాలను నిస్పక్షపాతంగా వెల్లడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

'హరితహారం' మొక్కల

పెంపకమే లక్ష్యం

- సంరక్షణపై 'వార్డ్ వాచ్'లకు శిక్షణ తరగతులు
- జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు

సిద్దిపేట రూరల్ : రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కల సంరక్షణనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందని జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు అన్నారు. మంగళవారం సిద్దిపేట మండల పరిషత్ కార్యాలయంలో వార్డ్ వాచ్‌లుగా ఎంపికైన సిబ్బందికి ఒకరోజు శిక్షణ తరగతులకు డీపీవో హాజరై మాట్లాడారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్కను రక్షించాలని కోరారు. రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలు చనిపోయిన, ఏ ఇతర కారణంతో అయిన మొక్క ఎదగకపోయినా దాని స్థానంలో మరో మొక్క నాటాలన్నారు. ఏడాదిలో ఒక మొక్కకు 40 సార్లు నీళ్లు పోయాల్సి ఉంటుందన్నారు. ట్రాక్టర్ ద్వారా మొక్కమొక్కకు నీళ్లు పోయాలని, మొక్క ఏర్పాటు చేసిన ట్రీగార్డ్‌ను సరిచేయాలని, మొక్క మొదలు వద్ద కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా చేయాలని, ప్రతి క్షణం మొక్క రక్షణ కోసమే పనిచేయాలని కోరారు. మొక్కలకు వ్యాధులు సంభవిస్తే వెంటనే ఉపాధిహామీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో పచ్చదనాన్ని పంచేలా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో సిద్దిపేట, చిన్నకోడూరు, నంగునూరు, చేర్యాల, కొమురవెల్లి మండలాల సిబ్బంది, ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, పిల్డ్, టెక్నిక్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో శంకర్‌కుమార్

హరితరక్షణలో 'హుస్నాబాద్'

నంబర్‌వన్‌గా నిలవాలి

- ఆర్డీవో శంకర్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతిమొక్కను సంరక్షించి జిల్లాలో హుస్నాబాద్ డివిజన్‌ను నంబర్‌వన్ స్థానంలో నిలపాలని ఆర్డీవో శంకర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులోని లక్ష్మిగార్డెన్‌లో డివిజన్‌స్థాయి హరిత రక్షణ సైనికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. హుస్నాబాద్ డివిజన్‌స్థాయిలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు 250 మంది 'హరిత రక్షణ సైనికులను' నియమించినట్లు తెలిపారు. 400 మొక్కలకు ఒకరక్షణ సైనికుడు పనిచేస్తాడని నాటిన మొక్కను కాపాడే పూర్తిబాధ్యత హరిత సైనికుందేన్నారు. కోహెడ, చిగురుమామిడి, మద్దూరు, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో హరితహారంలో ఇచ్చిన టార్గెట్ పూర్తిచేయాలన్నారు. అందుకోసం ఆయా మండలాలు ఎంపీడీవోలు, ఏపీఎంలు, టెక్నికల్‌అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. హరితహారంలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవన్నారు. ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏడిఏ పి.మహేశ్, ఫారెస్ట్ అధికారి శ్యాం, కృష్ణ, ఐదు మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఫారెస్ట్ అధికారులు, ఏపీవోలు, టీసీలు, ఈసీలు, హరితరక్షకులు ఉన్నారు.

'తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం'

జహీరాబాద్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని జిల్లా సంక్షేమాధికారి మోతి అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జహీరాబాద్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. బిడ్డకు భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తవన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే పౌష్టికాహారం కూడా పిల్లలకు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. తల్లిపాల ప్రాధాన్యతను తెలిపే వారోత్సవాలను అంగన్‌వాడీ టీచర్లు విధిగా కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. అనంతరం సాముహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. రీజనల్ ఆర్గనైజర్ లక్ష్మి, సీడీపీవో సుభద్ర, సూపర్‌వైజర్లు అంజమ్మ, చంద్రమణి, తులసి, శ్యామల, పద్మ, రిజ్వానాబేగం, శశికళ, సువర్ణ పాల్గొన్నారు.

'ఈ-పాస్'తోనే రేషన్ సరుకులు సరఫరా

- జాయింట్ కలెక్టర్ పద్మాకర్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జేసీ పద్మాకర్ , అధికారులు

సిద్దిపేట రూరల్ : ఈ-పాస్ ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని జాయింట్ కలెక్టర్ జేసీ పద్మాకర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ-పాస్ విధానంతో అవినీతికి తావు లేకుండా ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందని చెప్పారు. ఈ విధానం ఆగస్టు నుంచే అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 681 రేషన్ డీలర్లకు ఈ-పాస్ మిషన్, ఎలక్ట్రానిక్ తూకం కాంటాలు అందజేసి వారికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ మిషన్‌కు నిత్యం మూడు గంటలు తగ్గకుండా ఛార్జింగ్ పెట్టాలన్నారు. మంగళవారం వరకు 304 చౌక ధరల దుకాణాలకు గోదాం నుంచి రేషన్ సరుకులు రాగా 240 చౌక ధరల దుకాణాలలో మాత్రమే సరుకులు పంపిణీ చేశారని తెలిపారు. మిగతా వారు కూడా ఈ-పాస్ మిషన్ ద్వారా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆలస్యంగా సరుకులు పంపిణీ చేయవద్దని అన్నారు. చౌక ధరల దుకాణం నుంచి ఏ సమయంలో సరుకుల పంపిణీ చేశారో అట్టి సమయం ఈ-పాస్ మిషన్‌లో నమోదు అవుతుందన్నారు. సరుకుల పంపిణీని గంట గంటకు ఆన్‌లైన్లో పరిశీలించే సౌకర్యం ఉన్నందున డీలర్లు నిర్లక్ష్యం చేయకుండా సరైన సమయంలో సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి కార్డుదారు తన కుటుంబీకుల్లో ఏ ఒక్కరైనా చౌక దుకాణానికి వెళ్లి వేలిముద్ర ద్వారా సరుకులు తీసుకోవచ్చని తెలిపారు. ఈనెల 20నుంచి సరుకుల పంపిణీకి సమయపాలన పాటించాలన్నారు. మంగళవారం వరకు 2,81,769 కుటుంబాలకుగాను 8,594 కుటుంబాలకు మాత్రమే ఈ-పాస్ ద్వారా సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గోదాం ఇన్‌చార్జులు సరుకులను ఈపాస్ ద్వారా సప్లయ్ చేయాలని తెలిపారు. ఏదైన సమస్య ఉంటే హెల్ప్‌డెస్క్ నెంబర్ 7901006973 ఫోన్ చేయాలని సూచించారు. ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులు అందేలా తహసీల్దార్లు, వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరుకుల పంపిణీలో జాప్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో చంద్రశేఖర్, డీసీఎస్‌వో వెంకటేశ్వర్లు, ఆర్‌డీవో ముత్యంరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బకాయిలపై నివేదిక ఇవ్వండి : జేసీ

సిద్దిపేట మున్సిపాలిటీ : ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకుని బిల్లులు బకాయిపడ్డ లబ్ధిదారుల నివేదికలు తయారు చేయాలని జాయింట్ కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ తహసీల్దార్లతో మాటాడారు. గతంలో నిర్మాణాలు పూర్తిచేసుకుని, బిల్లులు ఆగిపోయిన లబ్ధిదారుల గుర్తింపులో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల బృందం సహాయంతో తమ తమ మండలాల్లో ఇళ్లను సందర్శించి దశల వారీగా నివేదికలు అందించాలని ఆదేశించారు. తద్వారా బిల్లు చెల్లింపును వేగవంతం చేయవచ్చని సూచించారు. కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ చంద్రశేఖర్, డీసీడీవో వెంకటేశ్వర్లు, ఆర్‌డీవో ముత్యంరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు

గజ్వేల్‌అర్బన్: గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని గడకార్యాలయంలో పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో చేపడుతున్న వైకుంఠదామాలు, డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకుంఠదామాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. దసరాలోగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తానన్నారు. ఆయనవెంట ఈఈ అనిల్, డీఈఈలు శ్రీనివాస్‌రెడ్డి, జ్ఞానంగౌడ్, ప్రభాకర్, నర్సింలు, సుభాష్, శ్రీనివాస్‌రెడ్డి, ఏవో యాదగిరిరెడ్డి, ఎంపీడీవో జయదేవ్‌ఆర్య తదితరులున్నారు.


సమీక్ష నిర్వహిస్తున్న హనుమంతరావు

డబుల్ ఇళ్లు, ఎడ్యుకేషన్ హబ్ పరిశీలన

గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్‌లో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ఎడ్యుకేషన్ హబ్, వంద పడకల ఆసుపత్రిని గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు పరిశీలించారు. వంద పడకల ఆసుపత్రిని ఈ నెల 30లోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ హబ్‌లో ఆకస్మిక తనిఖీలు చేసి విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమయానికి బస్ రావడం లేదని విద్యార్థులు తెలుపడంతో మేనేజర్ పాల్‌కు ఫోన్ చేసి సమయానికి అనుగుణంగా బస్సును నడపాలని ఆదేశించారు. నాణ్యమైన విద్యనందించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయనవెంట మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశశి తదితరులున్నారు.

ప్రేమనిలయం నిర్వాహకుడిని చితకబాదిన విద్యార్థులు

- లైంగికంగా వేధిస్తున్నాడని ఆగ్రహం
- విచారిస్తున్న జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారులు

సిద్దిపేట కల్చరల్ : అనాథశ్రమం పేరిట పిల్లలను చేర్చుకొని బాలికల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్న 'ప్రేమనిలయం' నిర్వాహకుడు ప్రభాకర్‌ను విద్యార్థులు చితకబాదారు. ఈ సంఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.

సిద్దిపేట పట్టణంలోని కేసీఆర్‌నగర్‌లో మూడేళ్ల నుంచి ప్రేమనిలయం(అనాథశ్రమం) పేరిట అనాథ బాలబాలికలను చేరదీసి దాతల సహకారంతో విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఈ అనాథశ్రమం ఏర్పాటుకు ఎలాంటి అనుమతులూ పొందలేదు. అనాథశ్రమం ఏర్పడిన నాటినుంచి జిల్లాలోని పలుప్రాంతాల నుంచి 15 మంది బాలికలు, 15 మంది బాలురను చేరదీసి ఇక్కడ ఆశ్రయం కల్పించారు. కొన్ని నెలల నుంచి నిర్వాహకుడు ప్రభాకర్ తరచుగా తాగొచ్చి బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించేవాడని పలువురు విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఓ విద్యార్థిని నిర్వాహకుడి వేధింపుల విషయమై బంధువులకు తెలిపింది. సాయంత్రం అక్కడికి చేరుకున్న విద్యార్థిని, ఆమె బంధువులు, స్థానికుల సహాయంతో కలిసి ప్రభాకర్‌ను నిలదీశారు. మిగతా విద్యార్థినులు కూడా ప్రభాకర్ తీరుపై వారికి చెప్పడంతో కోపోద్రిక్తులైన స్థానికులు, బంధువులు ప్రభాకర్‌పై పిడిగుద్దులు కురిపించారు. అనంతరం విద్యార్థులు కర్రతో నిర్వాహకున్ని చితకబాదారు. తన భర్త దుర్బుద్ధి తెలుసుకున్న అతని భార్య కూడా ప్రభాకర్‌ను చెప్పుతో కొట్టింది. ఏడెనిమిది నెలల నుంచి ప్రభాకర్ తాగొచ్చి వేధింపులకు పాల్పడుతుండేవాడని విద్యార్థినులు ఆవేదన చెందారు. రాత్రి సమయంలో డోరు లాక్ చేయొద్దని చెప్పి వెళ్లేవాడని, తలుపులు పెట్టుకుంటే అర్ధరాత్రి వచ్చి డోర్‌ను గట్టిగా కొట్టేవాడని వారు తెలిపారు. ఓపిక నశించి తమ బంధువులకు తెలిపినట్లు వారు వెల్లడించారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా శిశు సంక్షేమ అధికారి స్వప్న, డీడబ్ల్యూవో భాస్కర్ అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రేమనిలయం సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆశ్రమంలో ఉన్న 15 మంది బాలికలను సిద్దిపేట బాలుర సదనంకు, 15 మంది బాలురను మెదక్ జిల్లా దొంతి హాస్టల్‌కు తరలిస్తామనారు.


ప్రభాకర్‌ను చెప్పుతో కొడుతున్న అతని భార్య

'మిషన్ భగీరథ'ను పరిశీలించిన

ఐఏఎస్ అధికారుల బృందం

గజ్వేల్‌అర్బన్: గజ్వేల్ మండల పరిధిలోని కోమటిబండలో గతేడాది ప్రధాని మోదీ ప్రారంభించిన మిషన్‌భగీరథ పథకాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐఏఎస్‌ల బృందం మంగళవారం పరిశీలించింది. సీఎం నియోజకవర్గంలోని కోమటిబండ గుట్టపై నిర్మించిన జీఎల్‌బీఆర్ (గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) తో పాటు గజ్వేల్ నియోజకవర్గానికి అయ్యే నీటి సరఫరా విధానాన్ని ఐఏఎస్‌ల బృందానికి గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు, మిషన్ భగీరథ ఎస్‌ఈ విజయ్‌ప్రకాశ్, ఈఈ రాజయ్య వివరించారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషిని ఐఏఎస్‌ల బృందం కొనియాడింది. ఈ బృందంలో దాదాపు 20 మంది ఐసీఎస్‌లు ఉన్నారు.



రాస్తారోకోను అడ్డుకుంటున్న పోలీసులు

మాజీ ఎంపీ పొన్నం అరెస్టుకు

నిరసనగా హుస్నాబాద్‌లో రాస్తారోకో

హుస్నాబాద్‌టౌన్ : కరీంనగర్ జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని మూడు రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. సీఎం చిత్రపటాన్ని దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకొన్నారు. రాస్తారోకో అనంతరం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి మాట్లాడారు. కరీంనగర్ జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా ఎటువంటి కార్యాచరణ లేకపోవడంతో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్ష చేపడితే పోలీసులు భగ్నం చేసి బలవంతంగా అక్కడి నుంచి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాస్తారోకోలో డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు కోమటి రాజవీరు, కాసర్ల అశోక్‌బాబు, ఎండి హసన్, కల్లెపల్లి వెంకటయ్య, అక్కు శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, విద్యాసాగర్, పచ్చిమట్ల సంపత్,మైదంశెట్టి వీరన్న,దొంతరవేని శ్రీనివాస్, ఇంతియాజ్, హరీశ్ తదితరులున్నారు.

'ఈ-పాస్ 'తో అక్రమాలకు చెక్

• డీఎస్‌వో వెంకటేశ్వర్లు

నంగునూరు : 'ఈ-పాస్' విధానంతో బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలూ జరగవని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో ఈ-పాస్ విధానం ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ విధానంపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డీలర్లకు శిక్షణ అందించామని పేర్కొన్నారు. రేషన్‌కార్డులోని సభ్యులకు మాత్రమే సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలిముద్ర మ్యాచ్ అయితేనే సరుకులు ఇస్తారన్నారు. జిల్లా వ్యాపంగా 681 దుకాణాలకుగాను 310 దుకాణాల్లో ఈ-పాస్ విధానం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఎంపీటీసీ జయ్‌పాల్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు సాయిలు, ఈ-పాస్ టెక్నికల్ అధికారి వేణు పాల్గొన్నారు.



నంగునూరులో ఈ-పాస్ విధానం ద్వారా బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న డీసీఎస్‌వో వెంకటేశ్వర్లు

పైకిరాని పాతాళగంగ

- జిల్లాలో కానరాని వర్షాలు
- నెలరోజుల్లోనే అడుగంటిన భూగర్భజలాలు
- సగటున 14 మీటర్ల లోతులో జలం
- బావులు, బోర్లున్నా ఫలితం అంతంతే
- నీటివసతి లేని రైతుల పరిస్థితి దయనీయం
- కరువుఛాయలతో రైతన్న ఆందోళన



చిన్నకోడూరు మండలంలో భూగర్భజలాలు తగ్గి బావిలో అడుక్కు చేరిన నీరు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: వర్షాలు లేక జిల్లాపై కరువుఛాయలు కమ్ముకున్నాయి. మేఘావృతమై ఊరిస్తున్న ఆకాశం నుంచి నీటిచుక్క కూడా కరువైంది. సాగుచేసిన పంటలన్నీ కీలకదశలో ఉన్నాయి. ప్రతిసారి ఈ పరిస్థితుల నుంచి భూగర్భ జలాలే గట్టెక్కిస్తాయి. బావులు, బోర్ల ద్వారా పాతాళగంగను పైకితెచ్చి పంటలకు పారిస్తుంటారు. వర్షాలు లేక పాతాళంలోనూ నీళ్లు అడుగంటాయి. ఇక నీటివసతి లేని రైతులపరిస్థితి మరింత దయనీయంగా మారింది.

జిల్లాలో అడుగంటుతున్న జలాలు

మే నెలాఖరు, జూన్‌లో ఆశాజనకంగానే వర్షాలు కురవడంతో భూగర్భజలాల మట్టం కూడా పెరిగింది. మరో రెండుమూడు భారీ వర్షాలు ఉంటే ఈ ఏడాదంతా పాతాళగంగ పరవళ్లు తొక్కేది. కానీ జూలైలో వరుణుడి కటాక్షం జిల్లాపై లేకపోయింది. దీంతో అత్యల్ప వర్షపాతం నమోదైంది. 210 మి.మీ సాధారణ వర్షపాతానికి ఈనెలలో కేవలం 151 మి.మీ వర్షపాతం నమోదుకావడంతో పరిస్థితి తారుమారైంది. జిల్లా సగటు ఇలా ఉంటే కొన్ని మండలాల్లో చిరుజల్లులు కూడా పడలేదు. జిల్లాలోని 22 మండలాల్లో 16 మండలాల్లో తక్కువ వర్షపాతం ఉండగా, మిగతా ఆరు మండలాల్లో సాధారణ వర్షాలు కురిశాయి. ఫలితంగా భూగర్భజలాల స్థాయిలో తేడా వచ్చింది. సగటున 14 మీటర్ల లోతులో భూగర్భజలాలు నిక్షిప్తమై ఉన్నట్లు తేలింది.

గతేడాది కంటే నయమే

గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం భూగర్భ జలాల పరిస్థితి మరీ ప్రమాదకరంగా లేదు. అయితే బావులు, బోర్లలో నీటిశాతం భారీగా తగ్గింది. మూడెకరాలు పారే నీరు ఎకరన్నరకే వినియోగించే పరిస్థితి ఉండడంతో రైతులు ధైర్యం చేయడం లేదు. బావులు, బోర్లలో ఉన్న నీళ్లు తాత్కాలికంగానే ఉపశమనం కలిగిస్తుందే తప్ప వర్షాలు లేకుంటే అంతే సంగతి. గతేడాది జూన్, జూలైలో ఇంచుమించు 25 నుంచి 30 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉండగా ఈ ఏడాది ఇదే నెలలో 14 నుంచి 17 మీటర్ల లోతులో ఉన్నాయి. కొన్ని మండలాల్లో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ మండలాల్లో కష్టమే

జూలైలో రికార్డుల ఆధారంగా ములుగు మండల కేంద్రంలో అత్యధికంగా 37 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. చిన్నకోడూరు, దుబ్బాక, గజ్వేల్, మిరుదొడ్డి, ములుగు, దౌల్తాబాద్, తొగుట, రాయపోల్ మండలాల్లోని పలు గ్రామాల్లో 20 నుంచి 30 మీటర్ల అడుగులో జలాలున్నాయి. జగదేవపూర్, కొండపాక, నంగునూరు, సిద్దిపేటఅర్బన్, సిద్దిపేట రూరల్, వర్గల్, కొమురవెల్లి, మద్దూరు, చేర్యాల, మర్కూక్, హుస్నాబాద్, అక్కన్నపేట, బెజ్జంకి, కోహెడ మండలాల్లో 6 నుంచి 18 మీటర్ల లోతులో పాతాళ గంగమ్మ పరవళ్లు ఉన్నాయి. విచిత్రమేమంటే మద్దూరు మండలం బెక్కల్‌లో కేవలం మీటరు లోతులో, నంగునూరు మండలం ఖాతలో రెండు మీటర్ల లోతులోనే జలాలు ఉండడం విశేషం.

నీళ్లు అడుగంటినయ్

- తిప్పరబోయిన ఎల్లయ్య, ఎన్సాన్‌పల్లి



సకాలంలో వర్షాలు కురవకపోవడంతో బావుల్లో నీళ్లు అడుగంటాయి. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం వల్ల బావుల్లో నీరు ఉండటం లేదు. దాంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. అప్పులు తెచ్చి సాగు చేస్తే కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు.

సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేకి

- రీ-డీజైనింగ్ పేరిట ప్రాజెక్టుల వ్యయం పెంపుతో అక్రమాలు
- మాటలతో గారడీ చేస్తున్న టీఆర్‌ఎస్
- తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు 'వంటేరు'

చేర్యాల : సీఎం కేసీఆర్ దళితుల పట్ల మొసలి కన్నీరుకారుస్తూ దళిత వ్యతిరేకిగా వ్యవహరిస్తూ వారి మనోభావాలు దెబ్బతీస్తున్నారని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు పుర్మవెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ వస్తే దళితుడినే సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి రాగానే మాటమార్చారని, అదే కొనసాగింపుగా దళితులపై దాడులకు ఒడిగడుతున్నారన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు నేరేళ్లలో దళితులపై దాడిచేయించారని, పంట గిట్టుబాటుధర అడిగినందుకు ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేశారని ఇదేనా బంగారు తెలంగాణ అని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నామన్న సీఎం గతంలో రన్నింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పెండింగ్‌లో పడేలా చేశారని, కేవలం రూ.26 వేల కోట్ల వ్యయంతో పూర్తికావాల్సి ఉన్నా రీ-డీజైనింగ్ పేరిట రూ.2 లక్షల కోట్లకు వ్యయం పెంచి అక్రమాలకు నిలయంగా మార్చారన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున పరిహారం ఇవ్వకపోగా వ్యవసాయాన్ని పండగలా చేస్తున్నామని రైతులపై మొసలి కన్నీరుకారుస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.800 కోట్లు నిధులు పక్కదోవ పట్టించారన్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్రానికి రూ.3వేల కోట్లు మిగులు ఉంటుందని చెప్పిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం రూ.19 వేల కోట్లు భారం పడుతుందని ప్రకటించడం శోచనీయమన్నారు. అమలుకాని హామీలనిస్తూ హైకోర్టు తీర్పుపేరిట తప్పించుకుని ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో గ్రామాల్లోకి వచ్చిన టీఆర్‌ఎస్ నాయకులను తరిమికొట్టి గుణపాఠం నేర్పుతారన్నారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌కు డిపాజిట్ దక్కనివ్వకపోగా, జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి పట్టని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి అడ్రస్ గల్లంతవుతుందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు పబ్బోజు రాములుచారి, మిట్టపల్లి నారాయణరెడ్డి అహ్మద్, రాజేందర్‌రెడ్డి, పిల్లి రవి, అంజయ్య, ఖుద్దూస్, పర్శరాములు, బాలనర్సయ్య, బొందిలి గణేశ్, లింగం, భిక్షపతి, పాండు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి

'మిషన్ భగీరథ'ను పరిశీలించిన

ఐఏఎస్ అధికారుల బృందం

గజ్వేల్అర్బన్: గజ్వేల్ మండల పరిధిలోని కోమటిబండలో గతేడాది ప్రధాని మోదీ ప్రారంభించిన మిషన్భగీరథ పథకాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐఏఎస్ల బృందం మంగళవారం పరిశీలించింది. సీఎం నియోజకవర్గంలోని కోమటిబండ గుట్టపై నిర్మించిన జీఎల్బీఆర్ (గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) తో పాటు గజ్వేల్ నియోజకవర్గానికి అయ్యే నీటి సరఫరా విధానాన్ని ఐఏఎస్ల బృందానికి గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు, మిషన్ భగీరథ ఎస్ఈ విజయ్ప్రకాశ్, ఈఈ రాజయ్య వివరించారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషిని ఐఏఎస్ల బృందం కొనియాడింది. తెలంగాణలో మహిళలు పడుతున్న బాధలను తొలగించేందుకే కేసీఆర్ మిషన్భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారని వారు పేర్కొన్నారు. బృందంలో దాదాపు 20 మంది ఐసీఎస్లు ఉన్నారు.



రాస్తారోకోను అడ్డుకుంటున్న పోలీసులు

మాజీ ఎంపీ పొన్నం అరెస్టుకు

నిరసనగా హుస్నాబాద్లో రాస్తారోకో

హుస్నాబాద్టౌన్ : కరీంనగర్ జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని మూడు రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్గౌడ్ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. సీఎం చిత్రపటాన్ని దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకొన్నారు. రాస్తారోకో అనంతరం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి మాట్లాడారు. కరీంనగర్ జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా ఎటువంటి కార్యాచరణ లేకపోవడంతో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్ష చేపడితే పోలీసులు భగ్నం చేసి బలవంతంగా అక్కడి నుంచి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాస్తారోకోలో డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు కోమటి రాజవీరు, కాసర్ల అశోక్బాబు, ఎండి హసన్, కల్లెపల్లి వెంకటయ్య, అక్కు శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, విద్యాసాగర్, పచ్చిమట్ల సంపత్,మైదంశెట్టి వీరన్న,దొంతరవేని శ్రీనివాస్, ఇంతియాజ్, హరీశ్ తదితరులున్నారు.

'ఈ-పాస్ 'తో అక్రమాలకు చెక్

• డీఎస్వో వెంకటేశ్వర్లు

నంగునూరు : 'ఈ-పాస్' విధానంతో బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలూ జరగవని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో ఈ-పాస్ విధానం ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ విధానంపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డీలర్లకు శిక్షణ అందించామని పేర్కొన్నారు. రేషన్కార్డులోని సభ్యులకు మాత్రమే సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలిముద్ర మ్యాచ్ అయితేనే సరుకులు ఇస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా 681 దుకాణాలకుగాను 310 దుకాణాల్లో ఈ-పాస్ విధానం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ విజయ్భాస్కర్, ఎంపీటీసీ జయ్పాల్రెడ్డి, సంఘం అధ్యక్షుడు సాయిలు, ఈ-పాస్ టెక్నికల్ అధికారి వేణు పాల్గొన్నారు.



నంగునూరులో ఈ-పాస్ విధానం ద్వారా బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న డీసీఎస్వో వెంకటేశ్వర్లు

పైకిరాని పాతాళగంగ

- జిల్లాలో కానరాని వర్షాలు
- నెలరోజుల్లోనే అడుగంటిన భూగర్భజలాలు
- సగటున 14 మీటర్ల లోతులో జలం
- బావులు, బోర్లున్నా ఫలితం అంతంతే
- నీటివసతి లేని రైతుల పరిస్థితి దయనీయం
- కరువుఛాయలతో రైతన్న ఆందోళన



చిన్నకోడూరు మండలంలో భూగర్భజలాలు తగ్గి బావిలో అడుక్కు చేరిన నీరు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: వర్షాలు లేక జిల్లాపై కరువుఛాయలు కమ్ముకున్నాయి. మేఘావృతమై ఊరిస్తున్న ఆకాశం నుంచి నీటిచుక్క కూడా కరువైంది. సాగుచేసిన పంటలన్నీ కీలకదశలో ఉన్నాయి. ప్రతిసారి ఈ పరిస్థితుల నుంచి భూగర్భ జలాలే గట్టెక్కిస్తాయి. బావులు, బోర్ల ద్వారా పాతాళగంగను పైకితెచ్చి పంటలకు పారిస్తుంటారు. వర్షాలు లేక పాతాళంలోనూ నీళ్లు అడుగంటాయి. ఇక నీటివసతి లేని రైతులపరిస్థితి మరింత దయనీయంగా మారింది.

జిల్లాలో అడుగంటుతున్న జలాలు

మే నెలాఖరు, జూన్లో ఆశాజనకంగానే వర్షాలు కురవడంతో భూగర్భజలాల మట్టం కూడా పెరిగింది. మరో రెండుమూడు భారీ వర్షాలు ఉంటే ఈ ఏడాదంతా పాతాళగంగ పరవళ్లు తొక్కేది. కానీ జూలైలో వరుణుడి కటాక్షం జిల్లాపై లేకపోయింది. దీంతో అత్యల్ప వర్షపాతం నమోదైంది. 210 మి.మీ సాధారణ వర్షపాతానికి ఈనెలలో కేవలం 151 మి.మీ వర్షపాతం నమోదుకావడంతో పరిస్థితి తారుమారైంది. జిల్లా సగటు ఇలా ఉంటే కొన్ని మండలాల్లో చిరుజల్లులు కూడా పడలేదు. జిల్లాలోని 22 మండలాల్లో 16 మండలాల్లో తక్కువ వర్షపాతం ఉండగా, మిగతా ఆరు మండలాల్లో సాధారణ వర్షాలు కురిశాయి. ఫలితంగా భూగర్భజలాల స్థాయిలో తేడా వచ్చింది. సగటున 14 మీటర్ల లోతులో భూగర్భజలాలు నిక్షిప్తమై ఉన్నట్లు తేలింది.

గతేడాది కంటే నయమే

గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం భూగర్భ జలాల పరిస్థితి మరీ ప్రమాదకరంగా లేదు. అయితే బావులు, బోర్లలో నీటిశాతం భారీగా తగ్గింది. మూడెకరాలు పారే నీరు ఎకరన్నరకే వినియోగించే పరిస్థితి ఉండడంతో రైతులు ధైర్యం చేయడం లేదు. బావులు, బోర్లలో ఉన్న నీళ్లు తాత్కాలికంగానే ఉపశమనం కలిగిస్తుందే తప్ప వర్షాలు లేకుంటే అంతే సంగతి. గతేడాది జూన్, జూలైలో ఇంచుమించు 25 నుంచి 30 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉండగా ఈ ఏడాది ఇదే నెలలో 14 నుంచి 17 మీటర్ల లోతులో ఉన్నాయి. కొన్ని మండలాల్లో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ మండలాల్లో కష్టమే

జూలైలో రికార్డుల ఆధారంగా ములుగు మండల కేంద్రంలో అత్యధికంగా 37 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. చిన్నకోడూరు, దుబ్బాక, గజ్వేల్, మిరుదొడ్డి, ములుగు, దౌల్తాబాద్, తొగుట, రాయపోల్ మండలాల్లోని పలు గ్రామాల్లో 20 నుంచి 30 మీటర్ల అడుగులో జలాలున్నాయి. జగదేవపూర్, కొండపాక, నంగునూరు, సిద్దిపేటఅర్బన్, సిద్దిపేట రూరల్, వర్గల్, కొమురవెల్లి, మద్దూరు, చేర్యాల, మర్కూక్, హుస్నాబాద్, అక్కన్నపేట, బెజ్జంకి, కోహెడ మండలాల్లో 6 నుంచి 18 మీటర్ల లోతులో పాతాళ గంగమ్మ పరవళ్లు ఉన్నాయి. విచిత్రమేమంటే మద్దూరు మండలం బెక్కల్లో కేవలం మీటరు లోతులో, నంగునూరు మండలం ఖాతలో రెండు మీటర్ల లోతులోనే జలాలు ఉండడం విశేషం.

నీళ్లు అడుగంటినయ్

- తిప్పరబోయిన ఎల్లయ్య, ఎన్సాన్పల్లి



సకాలంలో వర్షాలు కురవక పోవడంతో బావుల్లో నీళ్లు అడుగంటాయి. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం వల్ల బావుల్లో నీరు ఉండటం లేదు. దాంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. అప్పులు తెచ్చి సాగు చేస్తే కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు.

సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేకి

- రీ-డీజైనింగ్ పేరిట ప్రాజెక్టుల వ్యయం పెంపుతో అక్రమాలు
- మాటలతో గారడీ చేస్తున్న టీఆర్ఎస్
- తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు 'వంటేరు'

చేర్యాల : సీఎం కేసీఆర్ దళితుల పట్ల మొసలి కన్నీరుకారుస్తూ దళిత వ్యతిరేకిగా వ్యవహరిస్తూ వారి మనోభావాలు దెబ్బతీస్తున్నారని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్రెడ్డి విమర్శించారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో టీఎన్టీయూసీ అధ్యక్షుడు పుర్మవెంకట్రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ వస్తే దళితుడినే సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి రాగానే మాటమార్చారని, అదే కొనసాగింపుగా దళితులపై దాడులకు ఒడిగడుతున్నారన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు నేరేళ్లలో దళితులపై దాడిచేయించారని, పంట గిట్టుబాటుధర అడిగినందుకు ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేశారని ఇదేనా బంగారు తెలంగాణ అని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నామన్న సీఎం గతంలో రన్నింగ్లో ఉన్న ప్రాజెక్టులను పెండింగ్లో పడేలా చేశారని, కేవలం రూ.26 వేల కోట్ల వ్యయంతో పూర్తికావాల్సి ఉన్నా రీ-డీజైనింగ్ పేరిట రూ.2 లక్షల కోట్లకు వ్యయం పెంచి అక్రమాలకు నిలయంగా మార్చారన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున పరిహారం ఇవ్వకపోగా వ్యవసాయాన్ని పండగలా చేస్తున్నామని రైతులపై మొసలి కన్నీరుకారుస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.800 కోట్లు నిధులు పక్కదోవ పట్టించారన్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్రానికి రూ.3వేల కోట్లు మిగులు ఉంటుందని చెప్పిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం రూ.19 వేల కోట్లు భారం పడుతుందని ప్రకటించడం శోచనీయమన్నారు. అమలుకాని హామీలనిస్తూ హైకోర్టు తీర్పుపేరిట తప్పించుకుని ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో గ్రామాల్లోకి వచ్చిన టీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టి గుణపాఠం నేర్పుతారన్నారు. గజ్వేల్లో సీఎం కేసీఆర్కు డిపాజిట్ దక్కనివ్వకపోగా, జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి పట్టని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి అడ్రస్ గల్లంతవుతుందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు పబ్బోజు రాములుచారి, మిట్టపల్లి నారాయణరెడ్డి అహ్మద్, రాజేందర్రెడ్డి, పిల్లి రవి, అంజయ్య, ఖుద్దూస్, పర్శరాములు, బాలనర్సయ్య, బొందిలి గణేశ్, లింగం, భిక్షపతి, పాండు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్రెడ్డి

సినిమాలు

సిద్దిపేట


బాలాజీ	గౌతమ్‌నంద
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	దర్శకుడు
వెంకటేశ్వర	నక్షత్రం

దుబ్బాక

శ్రీనివాస	గౌతమ్‌నంద

చేర్యాల

బాలాజీ	ఫిదా



దుబ్బాక గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

• పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌రెడ్డి



దుబ్బాకలో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమారెడ్డి

దుబ్బాక: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో దుబ్బాకపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం దుబ్బాక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతున్నదని పేర్కొంటూ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయనన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదాను కల్పించడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, వాటి పేరుతో అమయాక ప్రజల భూములను లాక్కోవడాన్నే వ్యతిరేకిస్తున్నామని వివరించారు. సమావేశంలో నాయకులు బాల్‌రాజు, సంజీవరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, భూపాల్ గౌడ్, కనకయ్య, రాజ్‌కుమార్, రాజు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

పొన్నం ప్రభాకర్‌ను పరామర్శించిన శ్రావణ్‌కుమార్‌రెడ్డి

మిరుదొడ్డి: కరీంనగర్‌లో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం కరీంనగర్ ఆసుపత్రిలో శ్రావణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు.

'హరితహారంతో నిధుల దుర్వినియోగం'



ప్రొసీడింగ్ పత్రాలను చూపుతున్న నర్సయ్యపంతులు

చేర్యాల: హరితహారం పేరిట గ్రామ పంచాయతీ 14వ ఫైనాన్స్ నిధులను నిబంధనలకు విరుద్ధంగా మళ్లించి దుర్వినియోగానికి పాల్పడుతుండటం తగదని టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్రకార్యదర్శి ముస్త్యాల కిష్టయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి వకుళాభరణం నర్సయ్య పంతులు ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం చేర్యాలలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమ్ము రవి అధ్యక్షతన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. పంచాయతీలకు నిధులు కేటాయించకపోగా, ఉన్న నిధులను మళ్లించడం సబబుకాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక ప్రొసీడింగ్స్ విడుదలచేసి గ్రామ పంచాయతీ నిధులను మళ్లించారని ఆరోపించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లో మొక్కలకు ఆసరాగా పెట్టే కర్రలకు విచ్చలవిడిగా ఖర్చుచేయడం వెనక ఆంతర్యమేమిటన్నారు. రాజ్యాంగం సర్పంచులకు కల్పించిన అధికారాలను కాలరాస్తూ జాయింట్ చెక్ పవర్ అమలు చేయడం తగదన్నారు. పంచాయతీలను నిర్వీర్యం చేసేలా తీసుకున్న ఆ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు ఆది శ్రీనివాస్, చిరంజీవులు, యాదగిరి, లింగం, రాజయ్య, రాజు, ఓజయ్య, కాటం శ్రీనివాస్, కృష్ణ, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి: టీటీయూ

• టీటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం

• సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

సిద్ది పేట మున్సిపాలిటీ: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సింగాబట్టు రామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం టీటీయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సీసీఈ మూల్యాంకనాన్ని రద్దుచేసి ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, పీఈటీ, పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గజ్వేల్ ఆనంద్‌రెడ్డి, అంబటి సిద్దయ్య, ఆంజనేయులు, హన్మంత్‌రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎమ్మెల్సీ బోడకుంటి



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

చేర్యాల: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి మంత్రి హరీశ్‌రావు సుమారు రూ.3కోట్ల నిధులను మంజూరు చేసి కొన్నాళ్ల క్రితం శంకుస్థాపన చేయగా, టెండర్లు ఇటీవలె పూర్తికావడంతో మంగళవారం షాపింగ్ కాంప్లెక్స్, గోదాం నిర్మాణాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు. సీఎం కేసీఆర్ సాగు పెట్టుబడులకు ఆర్థికసాయంతోపాటి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించనున్నారన్నారు. అందుకోసమే మార్కెట్ యార్డుల అభివృద్ధి, గోదాంల నిర్మాణాలను చేపట్టారన్నారు. గజ్వేల్, సిద్దిపేటల మాదిరిగా చేర్యాల ప్రాంతంపై సీఎం, మంత్రి హరీశ్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు గోదావరి జలాలను మళ్లిస్తున్న క్రమంలో ఎక్కడా కూడా రైతులు ఏయిర్ వాల్వ్ లీక్ చేయవద్దని సూచించారు. నెలల తరబడి పంపింగ్ కొనసాగనున్న క్రమంలో గతంలో కన్నా అధిక సంఖ్యలో చెరువులు నింపుతామన్నారు. డబ్బులు పొందని భూనిర్వాసితులు కాలువ నిర్మాణ పనులను అడ్డుకోకూడదని, డబ్బులు అందని విషయం తమ దృష్టికి తీసుకువస్తే వారంలో అందజేసే ప్రయత్నం చేస్తామన్నారు. హరీశ్‌రావు చొరవతో రెండో లైన్ ద్వారా కూడా పంపింగ్ జరగనుందని, అందుకు సంబంధించిన మోటార్లు, విద్యుత్ ఏర్పాట్లు పూర్తికావచ్చాయన్నారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్, జడ్పీటీసీ సరిత, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరశర్మ, సర్పంచులు అరుణ, ఎల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, ఎంపీటీసీలు నర్సింగరావు, నర్సింహులు, శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు అంజయ్య, పట్టణాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, మార్కెట్ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు కృష్ణారెడ్డి, ఎలీషా, పర్శరాములు, హరి, లింగమూర్తి, వెంకటేశం, చంటి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కులవృత్తులకు పెద్దపీట వేస్తున్న సీఎం కేసీఆర్

• రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే రామలింగారెడ్డి



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

దుబ్బాక: సీఎం కేసీఆర్ కుల వృత్తుల ప్రోత్సాహానికి పెద్దపీటవేస్తున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే రామలింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దుబ్బాక మండలం ఆరెపల్లిలో గొల్లకుర్మలకు రాయితీపై గొర్రెలను ఆయన పంపిణీచేసి మాట్లాడారు. గొర్రెలను పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావులేదన్నారు. గొల్లకుర్మలు గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అమ్మన రవీందర్‌రెడ్డి, మల్లన్న ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రం, టీఆర్ఎస్ నాయకులు తౌడ శ్రీనివాస్, మల్లారెడ్డి, కనకయ్య, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పోరాటం

• అర్ధనగ్న ప్రదర్శనతో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికుల నిరసన

తొగుట: తొగుట మండలం తుక్కాపూర్ ఎస్‌పీఎం సెంటర్ వద్ద తమ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేసిన కార్మికులు మంగళవారం ఎస్‌పీఎం కార్యాలయం గేటు ఎదుట అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కుర్షిద్, నర్సింలు, విఠల్, ఎల్లం, రశాత్, రాజు, నాగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో ముస్తాబవుతున్న అయ్యప్ప ఆలయం

• 10 నుంచి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు



ముస్తాబవుతున్న అయ్యప్ప దేవాలయం

చేర్యాల: చేర్యాల మండల కేంద్రంలో నిర్మితమవుతున్న అయ్యప్ప ఆలయం విగ్రహ ప్రతి ష్ఠాపన మహోత్సవ వేడుకలకు ముస్తా బవుతున్నది. ప్రతిష్ఠాపన వేడుకలు ఈనెల10 నుంచి 12 వరకు నిర్వహించనుండడంతో చేర్యాలకు ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది. పాలకుర్తికి చెందిన బ్రహ్మశ్రీ పాలకుర్తి నృసింహరామ సిద్ధాంతి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించనున్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

చేర్యాల టౌన్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ బాలభాస్కర్, మ్యాథ మెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.పుష్ప మాదక ద్రవ్యాల వినియోగం, అనర్థాలు, నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు బాలసుబ్రహ్మణ్యం, రాజకుమార్, బాలరాజు, పల్లవి, త్యాగయ్య, సూర్యనారా యణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ ఆఫీస్ ఎదుట ధర్నా

చేర్యాల: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ కొమురవెల్లి తహసీల్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ధర్నా చేశారు. వర్గీకరణ విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తుండటం తగదని మండలాధ్యక్షుడు దండు నర్సింహులు అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారు శ్రీనివాస్‌కు సమర్పించారు. నర్సయ్య, బుద్దిరాజు, నర్సింగరావు, రాజయ్య, యాదగిరి, సత్తయ్య, కనకయ్య, నరేందర్, రాజయ్య వినతిపత్రాన్నిచ్చిన వారిలో ఉన్నారు.

'టీచర్స్‌కు ప్రమోషన్లు కల్పించాలి'

తొగుట: ఏకీకృత సర్వీస్ అమలులో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తొగుట మండలం లింగాపూర్ పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవుల్లో ఎండీఎం నిర్వహించిన ఉపాధ్యాయులకు ఈఎల్స్‌ను వెంటనే మంజూరు చేయాలని, 398 వేతనంతో ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు జయపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, రమేశ్, వెంకట్రామిరెడ్డి, ప్రసాద్, బొందయ్య, జయసింహరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో నిర్లక్ష్యం వద్దు

• ఉపాధి హామీ ఏపీడీ ఎగొండస్వామి


దుబ్బాక: ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఉపాధి హామీ ఏపీడీ ఎగొండస్వామి హెచ్చరించారు. మంగళవారం దుబ్బాకలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో హరితహారంపై నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మొక్కలను సంరక్షించడానికి అన్ని గ్రామాల్లో హరిత సైనిక కమిటీలను ఏర్పాటుచేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా ట్రాక్టర్ల ద్వారా మొక్కలకు నీరు పోయడానికి ట్రాక్టర్ డ్రైవర్లకు కూడా శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట ఎంపీడీవోలు లక్ష్మణ్‌రావు, మధుసూదన్, రాజిరెడ్డి, ప్రత్యేకాధికారులు శ్యాం సుందన్, మనోజ్‌కుమార్, ఏపీవోలు పద్మ, శంకర్, అధికారులు పాల్గొన్నారు.

ఇర్కోడ్ రోల్ మోడల్ స్కూల్

• మొక్కల సంరక్షణలో ఆదర్శం
• పాఠశాల గదుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

సిద్దిపేట రూరల్: పేరుకు తగ్గట్టుగా ఫలితాల సాధనలోనూ, మొక్కల పెంపకంలోనూ, విద్యార్థుల క్రమశిక్షణలోనూ ఇలా అన్నింటా ఆదర్శంగా నిలుస్తున్నది సిద్దిపేట మండలం ఇర్కోడు ప్రభుత్వ మోడల్ స్కూల్. గతేడాది హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించి విజయం సాధించారు. స్కూల్ ఆవరణంతా చెట్లతో పచ్చగా దర్శనమిస్తున్నది. మొదటి విడతలో 750 మొక్కలు, రెండో విడతలో 750 మొక్కలను నాటారు. విద్యార్థులు, అధ్యాపకుల కృషితో వాటిని సంరక్షిస్తూ స్కూల్‌ను ఆదర్శంగా నిలుపుతున్నారు. మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకొని సంరక్షిస్తున్నారు. ఈసారి 1000 మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేస్తున్నారు. ప్రహరీ లేనప్పటికీ 2500 మొక్కలను సంరక్షించడంలో విజయం సాధించారు. ఈ మధ్యనే మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

సీసీ కెమెరాల ఏర్పాటు



ఇర్కోడ్ మోడల్ స్కూల్ ఆవరణలో ఏపుగా మొక్కలు, తరగతి గదిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

పాఠశాలలో మొత్తం 21 కెమెరాలు బిగించారు. తరగతి గదులు, ఉపాధ్యాయుల గది, ప్రిన్సిపాల్ కార్యాలయం, పాఠశాల ప్రవేశ మార్గంతో కలిపి 16 కెమెరాలు ఏర్పాటు చేయగా, హాస్టల్‌లో 5 కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలన్నింటినీ వీక్షించడానికి ప్రిన్సిపాల్ గదిలో ఎల్ఈడీ టీవీ ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిన్ని మొక్కలను నాటుతాం



హరితహారం కార్యక్రమంలో మా విద్యార్థుల పాత్ర ఎనలేనిది. 2500 మొక్కల సంరక్షణను ప్రతీ విద్యార్థి, ఉపాధ్యాయులు బాధ్యతగా స్వీకరించారు. ఈసారి 1000 మొక్కలను నాటుతాం. సీసీ కెమెరాల ఏర్పాటుతో విద్యార్థులకు నైపుణ్యంతోకూడిన విద్యాబోధన అందుతుంది.

- నాగరాజు ప్రిన్సిపాల్

బయోమెట్రిక్‌తో రేషన్ సరుకుల పంపిణి


వినియోగదారుల వేలి ముద్రలు తీసుకుంటున్న కౌన్సిలర్, డీలర్

సిద్దిపేట టౌన్: 22వ వార్డులో మంగళవారం రేషన్ దుకాణంలో బయోమెట్రిక్ విధానాన్ని వార్డు కౌన్సిలర్ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బయోమెట్రిక్ విధానంతో సరుకుల పంపిణీలో ఎలాంటి అవతవకలు జరగవన్నారు. మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను రాష్ట్రంలో రోల్‌మోడల్‌గా నిలుపుటకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రాజు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో


రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్న సర్పంచ్

చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలంలోని గుర్రాలగొంది గ్రామంలో మంగళవారం రేషన్ సరుకులను సర్పంచ్ శాతరాజుపల్లి ఆంజనేయులు బయోమెట్రిక్ ద్వారా పంపిణీ చేశారు. ఈ-పాస్ మిషన్ ద్వారా పారదర్శకంగా ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని ఆయనన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసి మల్లేశం, ఉపసర్పంచ్ శివయ్య, శ్రీనివాస్‌రెడ్డి నర్సింలు, మహేశ్, డీలర్ పర్శరాములు పాల్గొన్నారు.

'పొన్నం'కు సిద్దిపేట నేతల పరామర్శ


పొన్నంను పరామర్శిస్తున్న ప్రభాకర్‌వర్మ

సిద్దిపేట కల్చరల్: కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ ఆమరణ దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను కరీంనగర్ పోలీసులు సోమవారం అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ ఆసుపత్రిలో పొన్నంను పరామర్శించారు. మెడికల్ కళాశాలను కరీంనగర్‌లో ఏర్పాటు చేస్తామని గతంలో ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చాలని వారు డిమాండ్‌చేశారు. మూడు రోజులుగా పొన్నం ఆమరణదీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కాగా, కళాశాలను ఏర్పాటుచేసే వరకు తన దీక్షను ఇలాగే కొనసాగిస్తానని పొన్నం తమతో చెప్పినట్లు వారు తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత

• ఐసీపీఎస్ జిల్లా కౌన్సిలర్ బి.రాజు

సిద్దిపేట రూరల్: బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసీపీఎస్ జిల్లా కౌన్సిలర్ బి.రాజు అన్నారు. మంగళవారం సిద్దిపేట మండలం మిట్టపల్లి గ్రామంలో ఎఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి హక్కు, భాగస్వామ్య హక్కులు ప్రధానమన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. సర్పంచ్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, వ్యవస్థలో బాల కార్మికులు, బడిమానేసిన పిల్లలు లేని రోజులు రావాలన్నారు. ఈ సందర్భంగా బాలల రక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ బాలకిషన్, హెచ్ఎం సత్యనారాయణ శర్మ, ఐఆర్‌డీఎస్ డైరెక్టర్ రాజలింగం, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

• ఉద్యోగులతో సమీక్షలో మున్సిపల్ కమిషనర్ రమణాచారి


సమావేశంలో రమణాచారి

సిద్దిపేట మున్సిపాలిటీ: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని మునిసిపల్ కమిషనర్ రమణాచారి విద్యుత్ లైన్లుమెన్లు, సిబ్బందికి సూచించారు. మంగళవారం తన ఛాంబర్‌లో వారితో ఏర్పాటుచేసిన రివ్యూ సమావేశంలో ఆయన పలు సూచనలిచ్చారు. ప్రతీ ఉద్యోగి తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని, విధి నిర్వహణలో అవసరమయ్యే వస్తువులను వెంట ఉంచుకోవాలన్నారు. పట్టణంలోని మామూలు లైట్ల స్థానంలో ఎల్ఈడీలను అమర్చాలని సూచించారు. స్తంభాలకు చుట్టూ ఉన్న గడ్డిని తొలగించాలన్నారు. పట్టణంలోని ఇనుప స్తంభాల సంఖ్య, లైట్లు లేని స్తంభాల సంఖ్య, రోడ్డుకు, మురుగు కాల్వలకు అడ్డుగా ఉన్న స్తంభాల వివరాలను సేకరించి కార్యాలయంలో అప్పగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం

• జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ నవీన్


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న నవీన్, ప్రతినిధులు

సిద్దిపేట టౌన్: స్థానిక జిల్లా పరిశ్రమల కేంద్రంలో పరిశ్రమలు స్థాపించాలనుకున్న అభ్యర్థులకు జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ నవీన్ మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పరిశ్రమలు పెట్టదలుచుకున్న అభ్యర్థులకు ప్రతి నెలా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా, ఆసక్తిగల అభ్యర్థులు kvic.org.in లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి నెలా మొదటి వారంలో వచ్చిన దరఖాస్తులపై ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వారం 116 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన చెప్పారు. వారికి మొదటి దశలో ఇంటర్వ్యూలు తీసుకున్నామన్నారు. తర్వాతి దశలో కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీలో పరిశీలించి ఆమోదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీఐసీ, డీఐసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బద్దిపడగ పాఠశాల మెట్లకు రెయిలింగ్

• ఏర్పాటు చేయించిన న్యాయవాది మల్లేశం


రెయిలింగ్ ఏర్పాటు చేసిన మెట్లపై విద్యార్థులు

నంగునూరు: మండలంలోని బద్దిపడగ ఉన్నత పాఠశాల మెట్లపై గ్రామానికి చెందిన న్యాయవాది ఉప్పరి మల్లేశం రెయిలింగ్ ఏర్పాటు చేయించారు. పాఠశాల మెట్లపై రెయిలింగ్ లేకపోవడంతో వికలాంగులైన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రహించి రెయిలింగ్ ఏర్పాటు చేశానని ఆయన వివరించారు.

200 మంది రైతులతో ప్రాజెక్టుల సందర్శన

సిద్దిపేట మున్సిపాలిటీ: ప్రభుత్వం నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులను నేడు సుమారు 200 మంది రైతులతో సందర్శిస్తామని రైతు రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాంలింగారెడ్డి తెలిపారు. మొదటగా రంగనాయక, అంతగిరి పోచమ్మ సాగర్ ప్రాజెక్టులను, అనంతరం చేవెళ్ళ సొరంగం పనులను సందర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరిరావు అధ్యక్షతన నిర్వహిస్తున్నామన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి: ఎమ్మార్పీఎస్

• తహసిల్ కార్యాలయాల్లో వినతి పత్రాల సమర్పణ


నంగునూరులో వినతి పత్రానిస్తున్న నాయకులు

సిద్దిపేట రూరల్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని భాస్కర్ మాదిగ కోరారు. మంగళవారం నంగునూరు మండల తహసీల్దార్ కార్యాలయన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ముట్టడించారు. తహసీల్దారుకు వినతి పత్రాన్నిచ్చారు. కార్యక్రమంలో కృష్ణయ్య, రాజమౌళి, కనకయ్య, శ్రీనివాస్, నర్సింలు, రాజేందర్, భూమయ్య, రాజు, పరషరాంలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడురూలో

చిన్నకోడూరు: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని ఉప తహసీల్దారు రాజిరెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మం, కిష్టయ్య, రమేశ్, రాజు, బాలయ్య వినతి పత్రాన్ని సమర్పించారు.


సిద్దిపేటలో వినతి పత్రాన్నిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుస్నాబాద్ సినిమాలు

వెంకటేశ్వర - నక్షత్రం

వెంకటేశ్వర కళామందిర్ -మాయామాల్

పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు

డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘు శంకర్‌రెడ్డి

బెజ్జంకి: పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగులు హక్కు అని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘు శంకర్‌రెడ్డి అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని వీఎస్‌పీసీ సంఘాల ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో బెజ్జంకి ఎమ్మార్సీ నుంచి తహసీల్దార్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ తరువాత పెన్షన్ లేకుండా చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో 1.20లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర క్షోభకు గురవుతున్నారని, ప్రభుత్వం ప్రజా స్వామ్య బద్ధంగా ఆలోచించి సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ ఒకటవ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్‌లో చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిషన్, బీటీపీఎస్ ఈపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ నర్సయ్య, మండల అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రఘు, ఎఫ్‌టీవీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్టీ జిల్లా అధ్యక్షుడు శేకర్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కోహెడలో ధర్నా

కోహెడ: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డీటీఎఫ్ కోహెడ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఎంఈవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు, కార్యదర్శులు సమ్మయ్య, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, ఉమాకుమారి, శ్రీరాములు, లక్ష్మారెడ్డి, రాదిక, సారిక సాజీద్, మురళి, సత్తయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

హుస్నాబాద్ టౌన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల సెప్టెంబర్, 2004 తరువాత విధుల్లో చేరిన ఉద్యోగులకు పెన్షన్ లేకుండా పోయిందని దీంతో వారి కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నాయని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, సంపత్‌రెడ్డి, ఈర్యానాయక్, మల్లయ్య, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, రాజ్‌మమ్మాద్, తిరుపతి, మల్లెశం, రవీందర్, తిరుపతి రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరితహారంపై అవగాహన ర్యాలీ



హరితహారంపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

హుస్నాబాద్ రూరల్: హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివిజన్ స్థాయి ఎంపీడీవోలు, ఏపీవోలు, టీసీలు, హరిత రక్షణ సైనికులు మంగళవారం హుస్నాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని నాగారం రోడ్డు నుంచి కరీంనగర్ రోడ్డులో గల మోడల్ స్కూల్ వరకు ర్యాలీ సాగింది. అక్కడ రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్డీవో శంకర్‌కుమార్, ఎంపీడీవో అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈపాస్ విధానంతో మేలు

బెజ్జంకి: మండలంలోని శీలాపూర్ రేషన్ దుకాణంలో ఈ పాస్ మిషన్ ద్వారా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని జడ్పీటీసీ తన్నీరు శరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాస్ విధానంతో లబ్ధిదారులకు మేలు జరుగుతందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ఏఎంసీ డైరెక్టర్ మల్లికార్జున్, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ, రోడ్డు పనుల పరిశీలన

బెజ్జంకి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజీ పనులను మంగళవారం సీపీఐ మండల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ, రోడ్డు పనులు చేపట్టి నాలుగు నెలలు కావస్తున్నా పూర్తికాలేదన్నారు. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మహేందర్, రూపేష్, మధు, సంతోష్, రాకేష్, కృష్ణ, నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చలో సిద్దిపేట పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు నిర్వహించిన ఉద్యమంలో అసువులు బాసిన వారికి ఈ నెల 11వ తేదీన సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నివాళులర్పించే కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని అండేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. నాయకులు శ్రీనివాస్, దేవయ్య, రాజు, రవీందర్, కౌన్సిలర్ లక్ష్మి పాల్గొన్నారు.

కార్మికుల దీక్షకు మద్దతు

హుస్నాబాద్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని హుస్నాబాద్ డీఈ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులకు మంగళవారం టీఈఈ 1104 యూనియన్ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మురళీ కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, లింగ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో విద్యాసంస్థల బంద్

బెజ్జంకి: కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ నాయకులు మంగళవారం మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బంద్ చేయించారు. ఈ సందర్భంగా యుజవన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి మెడికల్ కళాశాలకు అనుమతి లభించినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌వోసీ ఇవ్వడం లేదన్నారు. రాజశేఖర్, మహేష్, జితేందర్, ఉదయ్, సంపత్, ప్రభకర్ పాల్గొన్నారు.

పొట్లపల్లి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

హుస్నాబాద్ రూరల్: మండలంలోని పొట్లపల్లి స్వయం భూ రాజేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 4 నెలలకు సంబంధించిన హుండీ ఆదాయం 2లక్షల 39వేలు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ లెక్కింపులో అలివేలు మంగ భజన మండలి అధ్యక్షురాలు బొద్దుల కనుకలక్ష్మి, గాజె వనజ, స్వరూపారాణి, కొండూరి అరుణ, మర్యాల ఊర్మిల, ఉప్పుల సుజాత,పెరుమాండ్ల చంద్రకళ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం అలివేలు మంగ భజన మండలి ప్రతినిధులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. హుండీ ఆదాయ లెక్కింపును అధికారులు పర్యవేక్షించారు.

పొన్నం అరెస్టు అప్రజాస్వామికం: టీజేఏసీ



కోహెడలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్ టౌన్: మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను భగ్నం చేసి అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని టీజేఏసీ జిల్లా కో చైర్మన్ రవీందర్, మండల చైర్మన్ మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నియంతృత్వ ధోరణి మానుకోవాలన్నారు. వెంటనే కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కోహెడలో ధర్నా

కోహెడ: కరీంనగర్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నంను అరెస్టు చేయడంపై కోహెడలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిరంకుశ పాలన మానుకోవాలని ఆందోళన చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని మరిచిపోవడం వల్లే మెడికల్ కళాశాల కోసం దీక్ష చేయాల్సి వచ్చిందని నాయకులు పేర్కొన్నారు. వెంటనే మెడికల్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ర రవీందర్, సర్పంచులు మల్లారెడ్డి, నాగేశ్వరి, మాజీ సర్పంచులు సుధాకర్, భాను ప్రకాష్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు ధర్మయ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

హుస్నాబాద్: ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ, అడ్వకేట్ పొన్నం ప్రభాకర్‌ను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం హుస్నాబాద్ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించినట్లు ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్‌రెడ్డి, చిత్తారి హన్మయ్య తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, దేవేందర్, కృష్ణమూర్తి, మురళీమోహన్, వెంకటయ్య, బాలకిషన్, శివశంకర్‌గౌడ్, పిట్టల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నాణ్యతను పరిశీలించిన ఆర్‌అండ్‌బీ ఈఈ

బెజ్జంకి: మండల కేంద్రం నుంచి బెజ్జంకి క్రాసింగ్ వరకు రూ. 7కోట్లతో నిర్మించిన రెండు వరుసల రహదారి నిర్మాణ పనుల నాణ్యతను కరీంనగర్ ఆర్‌అండ్‌బీ ఈఈ రామాచార్యులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం కోసం వినియోగించిన మెటీరియన్ శాంపిల్స్‌ను సేకరించారు. కార్యక్రమంలో డీఈ నర్సింగారావు, ఏఈ, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

నేరేళ్ల బాధితులకు న్యాయం చేయాలి

హుస్నాబాద్: నేరేళ్ల బాధితులకు న్యాయం చేసి, దళితులను చిత్రహింసలకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు మల్లేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. వేములవాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరేళ్ల బాధితులను పరామర్శించి సంఘటన వివరాలను తెలుసుకున్నామన్నారు. బాధితులకు అన్ని సంఘాలు, పార్టీల మద్దతు ఉందని వారికి న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని చెప్పారు.

వర్షంతో అన్నదాతకు ఊరట

రసం పీల్చే పురుగుతో ఆందోళన చెందుతున్నరైతు

మద్దూరు: రెండు వారాలకు పైగా వర్షాల జాడ లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందారు. మండల వ్యాప్తంగా 2,750 హెక్టార్లలో మొక్కజొన్న, 4,500 హెక్టార్లలో పత్తి, 150 హెక్టార్లలో కంది పంట లు సాగు చేశారు. వర్షాలు పడకపోవడంతో పంటలు వాడుముఖం పట్టాయి. అన్నదాత ఆశలు ఆవిరయ్యే సమయంలో మంగళవారం ఉదయం కురిసిన 19.0 మిల్లీమీటర్ల వర్షం ఆశలు రేకెత్తించింది. పత్తిపంట వేసి 45 రోజులు కావస్తున్నా సరైన వర్షాలు లేకపో వడంతో ఎదుగుదల నిలిచిపోయింది. దీంతో చెట్లకు గూడ వచ్చేసింది. రసం పీల్చే పురుగుల ఉధృతి ఎ క్కువ కావడంతో ఆకు ముడతలు పడిపోయింది. దీం తో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాధికారులు సలహాలు సూచనలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట ఎండుముఖం పట్టడంతో ఆశలు వదులుకున్నారు. మంగళవారం కురిసిన వర్షం రైతుల్లో ఆవలు రేకెత్తించినా వారంలో మళ్లీ వర్షాలు కురిస్తే తప్ప పంట చేతి కందకుండా పోతుందని వాపోతున్నారు. ప్రభుత్వం పంటల సర్వేనిర్వహించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.



ధర్మారంలో పత్తికి సోకిన రసం పీల్చే పురుగు

అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

అక్కన్నపేట: మండలంలోని మోత్కుల పల్లిలో గుగులోతు జుమ్లా అనే రైతుకు చెందిన మూడున్నర ఎకరాల మొక్కజొన్న పంటపై అడవి పందులు దాడి చేశాయి. దీంతో పంట మొత్తం ధ్వంసమైంది. కొన్ని రోజులుగా అడవి పందులు మోత్కులపల్లి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ పంటలను ధ్వంసం చేస్తున్నా అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. నష్ట పోయిన పంటకు పరిహారం చెల్లించేందుకు అధికారులు కృషి చేయాలని పలువురు రైతులు కోరారు. లేకుంటే అప్పుల పాలవుతామని పేర్కొన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	గౌతమ్‌నంద
తూప్రాన్	
వెంకటేశ్వర	గౌతమ్‌నంద

జీఎస్టీపై ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్న సీఎం

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్

గజ్వేల్ అర్బన్: జీఎస్టీపై ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజుపంతులు ఆరోపించారు. మంగళవారం వారు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో జీఎస్టీపై ప్రశంసలు కురిపించడంతో పాటు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి జీఎస్టీపై సలహాలు, సూచనలు చేశానని సీఎం చెప్పారని, ఇప్పుడేమో భారీగా నష్టం వాటిల్లుతోందని మాట్లాడడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఇదే విషయంపై గతంలోనే రాష్ట్ర ఆర్థిక మంత్రి తెలంగాణకు రూ. 20వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని చెప్పారని, కానీ కేసీఆర్ గతంలో మెచ్చుకుని ఇప్పుడు విమర్శించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎన్‌డీఏ పెద్దలు కోరకముందే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన సీఎం ఆయన చేసుకున్న ఒప్పందం బెడిసి కొట్టడంతోనే ఇలా విమర్శలు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. వారి వెంట నాయకులు చారి, గుంటుకు శ్రీను, లక్ష్మణ్, గడ్డం చంద్రం, గుండు లక్ష్మణ్, దుర్గిరాజు తదితరులున్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

వర్గల్: వరల్డ్ విజన్ ఇండియా హెల్త్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు మొబైల్ ర్యాలీని మండల వైద్యాధికారి మాధవి, గౌరారం ఎస్ఐ శ్రీధర్ మంగళవారం వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రారంభించారు. వర్గల్, మర్కుక్, ములుగు మండలాల్లో టీబీ వ్యాధిపైఅవగాహన కల్పించేందుకు మొబైల్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ రెండు వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జ్వరం, ఆకలి తగ్గడం, ఛాతిలో నొప్పి, దగ్గినప్పుడు రక్తం పడడం క్షయ వ్యాధి లక్షణాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోచయ్య, వైద్య సిబ్బంది భాస్కర్, వరల్డ్ విజన్ ఇండియా కోఆర్డినేటర్ నాగిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నాచగిరిలో లక్ష్మీకాంతారావు పూజలు

వర్గల్: మండలంలోని నాచగిరి లక్ష్మీనర్సింహ్మస్వామి క్షేత్రాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లక్ష్మీకాంతారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు స్వామివారి శేష వస్త్రాలతో పాటు లడ్డూ, తీర్థ ప్రసాదాలను అందజేశారు. నాచగిరి లక్ష్మీనర్సింహ్మస్వామి క్షేత్రాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఆలయ నూతన పాలక మండలి చైర్మన్‌గా నియామకమైన కొట్టాల యాదగిరిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు టేకులపల్లి రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాచారంలో మాయాబజార్ పౌరాణిక పద్య నాటకం

వర్గల్: రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ హైదరాబాద్ నేతృత్వంలో శ్రీ శారధ ప్రసన్న నాట్య కళామండలి బృందం సభ్యులు సోమవారం రాత్రి మండలంలోని నాచారంలో మాయాబజార్ పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శించారు. బలరాముడిగా హన్మంతరావు, కృష్ణుడిగా రామారావు, సత్యవతిగా అచ్చిరెడ్డి, నారదుడిగా నందు, అభిమన్యుడుగా కల్యాన్, చెలిగా అశోక్, ఘటోత్కచుడుగా నర్సింగరావు, లంభంగా మధు, జంభుగా రాజు, కైలాస్, సుభద్ర, వైష్ణవి, శశిరేఖ, సుమలత, నలిని, మంగలు వివిధ వేషధారణలో ప్రదర్శించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

గజ్వేల్ అర్బన్/గజ్వేల్ టౌన్: మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా శశి సూచించారు. మంగళవారం కళాశాలలో మత్తుపదార్థాలు - నివారణ చర్యలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శైలజ, అధ్యాకులు విజయ, గీత, రజిత, జయరాజ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గజ్వేల్ అర్బన్/గజ్వేల్ టౌన్: గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి కేటీఆర్ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

గజ్వేల్ అర్బన్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని ప్రజ్ఞాపూర్, రిమ్మనగూడ జడ్పీహెచ్‌ఎస్‌లలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవులను 240 రోజులకి పెంచాలని కోరారు. ఆయన వెంట నాయకులు రాజగోపాల్, శివశంకర్, జైపాల్‌రెడ్డి, భాగ్యరెడ్డి, కరీమొద్దీన్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డుల సవరణకు దరఖాస్తు చేసుకోండి

కొండపాక: భూమికి సంబంధించిన రికార్డుల సవరణకు ప్రజలు వీఆర్‌ఓవోలకు దరఖాస్తు చేసుకోవాలి తహసీల్దారు ఆరీఫా మంగళవారం తెలిపారు.

పొన్నం దీక్షకు నాయకుల సంఘీభావం

గజ్వేల్ అర్బన్: కరీంనగర్‌లో మెడికల్ కళాశాలు ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టిన నిరాహార దీక్షకు గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో నాల్గవ రోజు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పొన్నంకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామరాజుపంతులు, సర్దార్‌ఖాన్, నర్సింహాచారి, లక్ష్మణ్, గుంటుకు శ్రీను, గడ్డం చంద్రం, రాజు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

గజ్వేల్ ఆర్డీవో విజయేందర్‌రెడ్డి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆర్డీవో

ములుగు: నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ పరిమైన సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని గజ్వేల్ ఆర్డీవో విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పద్మాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో రైతుల భూముల వివరాలు సేకరించి రికార్డుల్లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఇందులో భాగంగానే భూముల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. కొండపోచమ్మ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి కావస్తుందని, లవణీయ పట్టా భూములకు ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి ఎవ్వరికీ అన్యాయం జరగకుండా చూడడం జరుగుతుందన్నారు. దీంతో పాటు వ్యవసాయ భూములను సర్వే చేసి చెట్లు, బోర్లు, ఇళ్ల వివరాలు సేకరించి వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

రెవెన్యూ రికార్డుల సవరణకు గ్రామసభలు

జగదేవ్‌పూర్: రెవెన్యూ రికార్డుల సవరణకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగమణి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలోని రెవెన్యూ రికార్డులు సరిగా లేవని, వీటి సవరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగానే మండలంలోని అన్ని గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీటీ యతీశ్, సర్పంచులు సుధాకర్‌రెడ్డి, రాధారవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాలిగామలో ఉచిత మెగా వైద్య శిబిరం

గజ్వేల్ అర్బన్: డివైన్ వర్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ హైదరాబాద్, ప్రజ్ఞాపూర్ ఆశాజ్యోతి, గజ్వేల్ క్షయ వ్యాధి నివారణ కేంద్రం, అహ్మదీపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని జాలిగామలో మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 386మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 38 మందిని వివిధ శస్త్ర చికిత్సల కోసం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు. 48మందికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. 36 మందికి టీబీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, వైద్యులు సుదర్శన్, తిరుపతిరెడ్డి, డీడబ్ల్యూఎస్ ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ ఆల్విన్, ఆశాజ్యోతి ఫాదర్ మైకేల్, కోఆర్డినేటర్ వీరబాబు, టీబీ నివారణ శాఖ సూపర్ వైజర్ తిరుపతిరెడ్డి, వరల్డ్ విజన్ ప్రసన్నకుమార్, పీహెచ్‌సీ అహ్మదీపూర్ సిబ్బంది నిరూప, ఆశాలు అరుంధతి, లావణ్య, ఉపసర్పంచ్ శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, యువజన సంఘం నాయకులు సంతోష్, ఆశాజ్యోతి సిబ్బంది రాజు, నరేంద్ర, స్వాతి, రాజు, ఉపేంద్ర, రాణి, ముంబాయికి చెందిన లీనా, జూలీ, అలెక్స్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు

గజ్వేల్ అర్బన్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం నాగరాజు డిమాండ్ చేశారు. గజ్వేల్‌లోని విద్యుత్ పరికరాల మరమ్మతు కేంద్రంలో సమ్మె చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులకు ఆయన సంఘీభావం ప్రకటించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ట్రాన్స్‌ఫార్మర్ రిఫేర్ సెక్టార్‌లో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. చాలీ చాలని జీతాలతో, అర్థాకలితో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీఐటీయూ నాయకులు బండ్ల స్వామి, పోచయ్య, శ్రీనివాస్, రఘుపతి, ముస్తాఫా, బాల్‌రాజు, ఎల్లం, యాదగిరి తదితరులున్నారు.



కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న నాగరాజు

బైండ్ల, పోతరాజులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

జగదేవ్‌పూర్: బైండ్ల, పోతరాజులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని బైండ్ల, పోతరాజుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ పోతరాజు రవీందర్ కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అన్ని కుల వృత్తుల వారికి నిధులు కేటాయించినట్లుగా తమకు కూడా ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు, మూడెకరాల భూమి, పెన్షన్లు అందించాలన్నారు.

దళిత వ్యతిరేక విధానాలు మానుకోవాలి

గజ్వేల్‌అర్బన్/రాయపోల్: ప్రభుత్వం దళిత వ్యతిరేక విధానాలను మానుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ సూచించారు. మంగళవారం దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శేర్‌పల్లిబందారం దళితులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేర్‌పల్లి బందారం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ప్రభుత్వ భూమి సిద్ధంగా ఉన్నా దళితులకు ఇచ్చిన భూములను లాక్కునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు లింగం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


హరితహారంలో భాగస్వాములు కావాలి


ములుగు: హరితహారం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కొక్కొండ ఎంపీటీసీ అమృత అన్నారు. మంగళవారం మండలంలోని సింగన్నగూడ గ్రామంలో మొక్కలు నాటారు. సర్పంచ్ అనిల రవీందర్, ఏపీవో సురేందర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల పాలిట దెయ్యం సీపీఎస్ విధానం

గజ్వేల్ అర్బన్: సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట దెయ్యం లాంటిదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు విఘ్నేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సక్రియ తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లా... ప్రాణాంతకం





- ఈ నెల 17 నుంచి టీకాలు
- 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు తప్పనిసరి

కొండపాక: పిల్లలు రోగాల బారిన పడకుండా ముందస్తుగా టీకాలు వేయించాలి. బిడ్డ పుట్టిన వెంటనే వ్యాధినిరోధక శక్తి మందులతోపాటు, ఇతర వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్లు, ఇంజక్షన్లు వేయిస్తుంటారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పలు కార్యక్రమాలు అమలుచేస్తున్నది. పిల్లలకు ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉండడానికి వాక్సిన్‌ను అందివ్వబోతుంది.

వ్యాధుల కాలం

ఇది వర్షాకాలం అంటే వ్యాధుల కాలం. కొత్త నీరు రావడం, వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల వ్యాధులు సోకే ప్రమాదముంది. జలుబు, దగ్గు, ఆయాసం, తలనొప్పితో కూడిన జ్వరాలు సోకే ఈ సీజన్‌లో వాటి నుంచి రక్షణ పొందాలంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరగాలి. అందుకు యాంటి బయోటిక్ టీకాలు వేయించుకోవాలి. మీజిల్స్(తట్టు), రూబెల్లా వైరస్ వల్ల దేశంలో ఏటా దాదాపు 49 వేల మంది చిన్నారులు చనిపోతున్నట్లు ఆరోగ్య సంస్థ లెక్కలు చెబుతున్నాయి. పిల్లలను ఆరోగ్యవంతులుగా చేయాలని, అవి సోకకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంఆర్ టీకా అందిస్తున్నది.


మీజిల్స్, రూబెల్లాతో వచ్చే వ్యాధులు

మీజిల్స్, రూబెల్లా ప్రాణాంతకమైన వ్యాధులు చిన్నారుల్లో వైకల్యాలు, మరణాలకు కూడా దారితీస్తాయి. ప్రధానంగా దగ్గడం, తుమ్మడం వల్ల వచ్చే తుంపరలతో ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. తట్టు సోకిన వారికి దద్దుర్లు కనబడటానికి ముందు నాలుగు రోజుల నుంచి దద్దుర్లు తగ్గిన తర్వాత 4 రోజులు తర్వాత సంబంధిత వ్యక్తి నుంచి ఇతరులకు వ్యాపిస్తుంది. అతిసారం, నిమోనియా, నోటిపూత, చెవి ఇన్ఫెక్షన్, కళ్ల దెబ్బతినడం వంటి సమస్యలు రావచ్చు. ఇది కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారి తీయవచ్చు. గర్భిణీగా ఉన్నపుడు కలిగే రూబెల్లా ఇన్ఫెక్షన్‌తో గర్భం కోల్పోవడం లేదా మృతశిశువు జన్మించడం జరగవచ్చు. ఇమ్యూనైజేషన్ పొందని చిన్నారులకు మీజిల్స్, రూబెల్లా ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఎక్కువ.

ఎంఆర్ టీకాతో రక్షణ

ఈ వైరస్ సోకకుండా ఉండడానికి ఏకైక మార్గం వ్యాక్సినేషన్ చేయించుకోవడం. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ టీకా వేయించుకోవాలి. ఈ నెల 17 నుంచి అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో, ఏరియా ఆస్పత్రిల్లో, పీహెచ్‌సీ, సబ్‌సెంటర్లల్లో, పాఠశాలల్లో ఇస్తారు. గతంలో వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు కూడా ఈ టీకాను మళ్లీ వేస్తారు. ఇది చిన్నారుల్లో వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. టీకాను వేయడానికి ప్రభుత్వం, వైద్యశాఖ సర్వం సిద్ధం చేసింది.







విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది(ఫైల్)

ఎవరెవరు వేయించుకోవాలి ?

పోషకాహార లోపం ఉన్న చిన్నారుల్లో అతిసారం, నిమోనియా వంటి రోగాలు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంది. వీరికి అధిక ప్రాధాన్యాన్నిచ్చి ఈ టీకా వేయాలి. తేలిక పాటి శ్వాస సంబంధిత ఇబ్బందులు అతిసారం, తక్కువ జ్వరం వంటి చిన్న చిన్న అస్వస్థతలు కలిగిన చిన్నారులకు కూడా ఈ టీకాను వేయించవచ్చు.

ఎవరికి వేయించకూడదు

అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులు ఉదాహరణకు అపస్మారక స్థితిలో ఉండడం, ఆస్పత్రిలో వివిధ రుగ్మతలతో చేరిన చిన్నారులు, గతంలో ఈ టీకాతో తీవ్రమైన అలర్జీ లేదా ప్రతిచర్యకు లోనైనవారికి ఇవ్వరాదు.


15 సంవత్సరాల లోపు వారికే ఎందుకు

పదిహేను సంవత్సరాల లోపు వయసు ఉన్న చిన్నారుల్లో ఈ వైరస్ సోకిన కేసులు అధికంగా ఉంటాయి. ఈ కారణంగా ప్రభుత్వం ఆ వయసు వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి వారినే లక్ష్యంగా ఎంచుకుంది.

పాఠశాలల భాగస్వామ్యం

పదిహేను సంవత్సరాలలోపువారు ఎక్కువశాతం పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉంటారు. అందుకే పాఠశాలల భాగస్వామ్యం తీసుకుంటున్నారు. అందుకు ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కూడా ఇచ్చారు. పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి ఈ టీకా గురించి వివరిస్తూ వేయించాలని సూచిస్తున్నారు.

పిల్లల ఆరోగ్యమే మా బాధ్యత



పిల్లలు ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్యశాఖ పని చేస్తున్నది. పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు మీజిల్, రూబెల్లా వాక్సిన్ ఎంతో దోహదపడుతుంది. 9 నెలల వయసు నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ వ్యాక్సిన్ అందించేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఈ వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు.

- మహమ్మద్ జాకీర్ హుస్సేన్, మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు

విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం



ప్రాణాంతక వ్యాధులైన మీజిల్ రూబెల్లా నివారణకు టీకా మందుపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం. ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నాం. 15 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఈ టీకా తప్పకుండా వేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. టీకా జీవితకాలం పనిచేస్తుంది.

- ఎ.శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఈవో , నంగునూరు

నైపుణ్యం సాధిస్తేనే భవిష్యత్తు

పటాన్‌చెరు రూరల్: నైపుణ్యంతో మంచి ఉద్యోగం పొందవచ్చని, నైపుణ్యమే బంగారు భవితకు బాట అని గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శివప్రసాద్ అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, టెక్ ట్రంక్ వెంచర్స్ సౌజన్యంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌పై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రో వీసీ మాట్లాడుతూ పరిశ్రమలో మార్పులు వేగంగా చోటుచేసుకుంటున్నాయని, ఆ మార్పులను విద్యార్థులు అవగతం చేసుకుని వృత్తినిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కొత్త విషయాలను ఇష్టంతో కష్టపడి నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన శిక్షకుడిగా పాల్గొన్న టెక్ ట్రంక్ వెంచర్స్ సాంకేతిక నిపుణుడు అన్ను పాండే మాట్లాడుతూ కృత్రిమ మేధపై నైపుణ్యం సాధిస్తే ఉద్యోగ అవకాశాలుంటాయని అన్నారు. కృత్రిమ మేధస్సుతో రోబోలకు రూపకల్పన చేస్తున్న దశలో కార్యశాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం ముదావహమని, ఈ అవకాశాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంజయ్ సూచించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఈశ్వరయ్య అతిథులను స్వాగతించగా, కార్యశాల సమన్వయకర్త కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శివప్రసాద్

ఇప్పుడూ మామిడి తినొచ్చు



వర్షాకాలంలో మామిడి కాయలు విక్రయించడం ఏమిటని ఆశ్చర్యపోతున్నారా.? అవును... సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో మంగళవారం నిర్వహించిన సంతలో చాంద్‌ఖాన్‌పల్లికి చెందిన మణెమ్మ మామిడి కాయలను విక్రయించారు. మామిడి కాయలు ఎండాకాలంలోనే లభిస్తాయి. చివరగా జూన్ వరకు కూడా మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. కానీ వర్షాకాలంలో మామిడి కాయలు విక్రయించడానికి రావడంతో జనాలు వాటిని ఆసక్తితో కొనుగోలు చేశారు. సాధారణంగా సీజన్‌లో మామిడి కాయలను రూ.5కు ఒకటి చొప్పున విక్రయించినప్పటికీ ప్రస్తుతం రూ.10కి ఒకటి చొప్పున విక్రయించారు. ఈ విషయమై మామిడి కాయలను విక్రయిస్తున్న మణెమ్మను 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా జహీరాబాద్ సమీపంలోని కోహీర్‌లో మామిడి కాయలు లభించడంతో అక్కడి నుంచి కొనుగోలు చేసి విక్రయించడానికి తీసుకువచ్చానని తెలిపారు.

- నారాయణఖేడ్



చీకట్లోనే మార్కెట్

దళారులుండరు... అమ్మకాల్లో రైతులే రాజులు

• తూప్రాన్ పట్టణంలో అర్ధరాత్రి నిర్వహణ • సస్తా ధరల్లో కూరగాయలు

మార్కెట్, సంత, అంగడి పేరేదైనా సరుకులన్నీ ఒకేచోటా సస్తాగా లభించే చోటు. కూలీలు, పేదలు వారంలో ఓ రోజు జరిగే అంగట్లోనే సరకులు కొంటుంటారు. ఈ మార్కెట్లన్నీ ఉదయం నుంచి సాయంత్రం చీకటి వరకే నిర్వహిస్తారు. రాత్రయ్యిందంటే కొనుగోళ్లుండవు. కానీ తూప్రాన్ పట్టణంలో మార్కెట్ రాత్రుల్లోనే సాగుతుంది. అమ్మకందారులు, కొనుగోలుదారులు రాత్రుల్లోనే మార్కెట్కొచ్చి కొనుగోళ్లు, అమ్మకాలు చేస్తుంటారు. మార్కెట్ ధరలను బట్టి రైతులు ధర ప్రకటిస్తే, బేరమాడి కొనుగోలు చేస్తుంటారు. కొనుగోలు, అమ్మకాల్లో దళారులు లేకుండానే మార్కెట్ కొనుగోళ్లు సాగుతున్నాయి. కొనుగోళ్లకు హైదరాబాద్, కామారెడ్డి నుంచి వ్యాపారులు వస్తుంటారు. ఈ వింతైన రాత్రి మార్కెట్ మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో నిత్యం జరుగుతుంది.

చీకట్లో మార్కెట్ అనగానే ఏదో గుట్టుగా సాగే తప్పుడు దందా కాదండోయ్.. తూప్రాన్ పట్టణంలో అర్ధరాత్రి రైతులే నిర్వహించే కూరగాయల మార్కెట్ ఇక్కడ అన్నీ సస్తా అనేది ఇక్కడికొచ్చే కొనుగోలు దారుల అభిప్రాయం.

- తూప్రాన్



తూప్రాన్ మండలంలో రైతులు భారీగా కూరగాయల సాగు చేపడుతుంటారు. రైతులు పండించిన కూరగాయలను ఎర్రగడ్డ మార్కెట్కు ఎక్కువగా తీసుకెళ్తుంటారు. ఎర్రగడ్డ మార్కెట్లో ఈ ప్రాంత రైతులు చాలా మంది గుర్తింపుకార్డులతో అమ్మకాలు సైతం చేస్తుంటారు. ఎర్రగడ్డకు తీసుకెళ్లలేని రైతుల ఇక్కడిక్కడే అమ్మకాలు చేస్తుంటారు. ఇక్కడిక్కడే అమ్మకాలు చేసేందుకు పట్టణంలోనే రాత్రుళ్లలో జరిగే ఓ మార్కెట్ ఉంది. ఈ మార్కెట్ అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉ. 5 గంటల వరకు సాగుతుంది. హైదరాబాద్ పాతసిటీలో నిర్వహించే జుమ్మేరాత్ బజారు లాగే ఉంటుంది. ఆ మార్కెట్ గురువారం తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకే వారంలో ఒకేరోజు సాగుతుంది. కానీ, తూప్రాన్ మార్కెట్ నిత్యం అర్ధరాత్రుల్లో స్ట్రీట్లైట్ల వెలుతురులో సాగిస్తుంటారు. పట్టణంలో హైవేకు ఒక వైపు కూరగాయాల మార్కెట్ నిర్వహిస్తుంటారు. రైతులు అర్ధరాత్రి నుంచే రైతులు తాము పండించిన కూరగాయాలను ఆటోరిక్షాలు, మోటారు సైకిళ్లు, సైకిళ్లపై తూప్రాన్కు తీసుకొస్తారు. వ్యాపారులు సైతం అర్ధరాత్రే వచ్చ ఇక్కడ కొనుగోళ్లు చేస్తుంటారు. చుట్టు పక్క ఎవరింట్లో పెళ్లిళ్లయినా ఇక్కడినుంచే కూరగాయలు తీసుకెళ్తుంటారు. అంతేకాదు అనేక శుభకార్యాలకు హోటళ్లకు, చిరువ్యాపారులు ఇక్కడే కొనుగోలు చేస్తుంటారు. పట్టణంలో కూరగాయాల వ్యాపారం చేసుకునే వారందరూ రాత్రుల్లో విచ్చేసి కొనుగోలు చేసి ఉదయం అమ్మకాలు చేసుకుంటుంటారు. మార్కెట్ డిమాండ్ను బట్టి కూరగాయల రేట్లుంటాయి. రైతు తాను పండించిన కూరగాయలను తనకిష్టమొచ్చిన మార్కెట్ ధరకు అమ్ముకునే మార్కెట్ ఇదొక్కటే. ఏవైనా కూరగాయాలు తక్కువగా మార్కెట్కు వస్తే డిమాండ్ అధికంగా ఉంటుంది. దళారుల్లేకుండా రైతులే అమ్మకాలు చేపట్టి, నగదు తీసుకెళ్తుంటారు. మార్కెట్ డిమాండున్న కూరగాయాలను రైతు తెస్తే ఎగబడి కొనుగోలు చేయడంతోపాటు, రైతును ఉక్కిబిక్కిరి చేస్తుంటారు. రైతు కొంచెం జాగ్రత్త వహిస్తే రాత్రి మార్కెట్లో అధిక ధరకు అమ్ముకోవచ్చు. ఈ రాత్రి మార్కెట్లో మేడ్చల్, మనోహరాబాద్, శివ్వంపేట, చేగుంట, చిన్నశంకరంపేట, నార్సింగి, రామాయంపేట, కామారెడ్డి ప్రాంతాల నుంచి విచ్చేసి కొనుగోలు చేస్తుంటారు. రాత్రి మార్కెట్ చూడాలంటే తూప్రాన్ పట్టణానికి విచ్చేసి ఓ లుక్కేయాల్సిందే.





శ్రీహరి కల్యాణం చూతము రారండి

- **నేడు మెదక్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం**
- **ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఏర్పాట్లు**
- **పార్టీలకతీతంగా శ్రీనివాస కల్యాణంలో పాల్గొనాలి: నిర్వాహకులు**

మెదక్ అర్బన్: వేంకటేశ్వర కల్యాణ మహోత్సవం బుధవారం మెదక్లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీనివాస కల్యాణ మహోత్సవం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఇప్పటికే వెంకన్న కల్యాణ మహోత్సవానికి తితిదే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మెదక్జిల్లాలో తొలిసారి నిర్వహిస్తున్న వేంకటేశ్వర కల్యాణానికి పెద్దఎత్తున భక్తులు హాజరవనున్నారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. కన్నుల పండువగా నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు మెదక్ జిల్లాలోని శ్రీవారి భక్తులు పాల్గొని కల్యాణమహోత్సవాన్ని తిలకించాలని నిర్వాహకులు కోరారు. శ్రీవారి కల్యాణమహోత్సవానికి ఉచిత ప్రవేశం, తీర్థప్రసాదాలు కూడా ఉచితంగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. తిరుమల నుంచి వేదపండిత బృందాలు, అర్చక స్వాములు మెదక్కు చేరుకున్నారు. వేద మంత్రోచ్ఛారణలతో పాటు శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన అన్నమయ్య సంకీర్తనలను నిర్వహించారు. తిరుమల ఆనంద నిలయంలో శ్రీవారి కల్యాణం ఏవైనంలో జరుగుతుందో అదే విధంగా మెదక్లోనూ జరగనుంది.



విలేకరులతో మాట్లాడుతున్న నిర్వాహకులు

పార్టీలకతీతంగా హాజరు కావాలి

రెండేళ్ల క్రితం మెదక్లో శ్రీనివాస కల్యాణం నిర్వహించాలని టీటీడీకి దరఖాస్తు చేశామని, అంతేకాకుండా ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని నిర్వాహకులు తెలిపారు. చంద్రబాబు ఆదేశంతో ఈ కల్యాణమహోత్సవ కార్యక్రమాన్ని మెదక్ జిల్లాలో నిర్వహించాలని నిర్ణయించారు. బుధవారం నిర్వహించనున్న కల్యాణమహోత్సవానికి పార్టీలకతీతంగా అందరూ హాజరు కావాలని వారు తెలిపారు. స్వామివారి కల్యాణంలో పాల్గొని ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు ప్రముఖ సిద్ధాంతి శాస్త్రుల కృష్ణమూర్తి, బట్టి జగపతి, కొండని సురేందర్గౌడ్, గంజి శ్రీనివాస్, వినోద్, వెంకటేశం, మచ్చేందర్నాథ్ కోరారు.



కలియుగ ప్రత్యక్ష దైవం

కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం చేయించడమే మానవ జీవనానికి పరమావధి. అని వేదాలు నిస్సంశయంగా వెల్లడిస్తున్నాయి. శ్రీనివాసుడి కల్యాణం తిలకించడం వల్ల సకల శుభాలు కలుగుతాయి. సకల సంపదలు సమకూరుతాయి. పరలోకంలో మహావిష్ణువు పదప్రాప్తి లభిస్తుంది. విశేషించి కలియుగంలో మానవులు అల్పమైన ఆయుష్షుతో, అనల్పమైన మందబుద్ధులై, అనేక రోగ పీడితులుగానూ, పాపకార్యాసక్తులుగా ఉన్నారు. కనుక శ్రీవారు కల్యాణచక్రవర్తియై కలియుగంలో విశేషంగా భక్తకోటిని కటాక్షిస్తున్నాడు. శ్రీనివాసుడు జగత్తుకు ఆనందం కలిగించి, లోకకల్యాణ కారకుడై ఏడుకొండలపై బాసిల్లుతున్నాడు. ఇహ జన్మలో సంతానం, ఉద్యోగ ప్రాప్తి, వివాహ యోగం, పదోన్నతులు, మహా పూజ్య పదవులు, గౌరవ ప్రతిష్టల వంటి కోరిన కోరికలు నెరవేరుతాయి

- శాస్త్రుల కృష్ణమూర్తి



చీకట్లోనే మార్కెట్

దళారులుండరు... అమ్మకాల్లో రైతులే రాజులు

• తూప్రాన్ పట్టణంలో అర్ధరాత్రి నిర్వహణ • సస్తా ధరల్లో కూరగాయలు

మార్కెట్, సంత, అంగడి పేరేదైనా సరుకులన్నీ ఒకేచోటా సస్తాగా లభించే చోటు. కూలీలు, పేదలు వారంలో ఓ రోజు జరిగే అంగట్లోనే సరకులు కొంటుంటారు. ఈ మార్కెట్లన్నీ ఉదయం నుంచి సాయంత్రం చీకటి వరకే నిర్వహిస్తారు. రాత్రయ్యిందంటే కొనుగోళ్లుండవు. కానీ తూప్రాన్ పట్టణంలో మార్కెట్ రాత్రుల్లోనే సాగుతుంది. అమ్మకందారులు, కొనుగోలుదారులు రాత్రుల్లోనే మార్కెట్‌కొచ్చి కొనుగోళ్లు, అమ్మకాలు చేస్తుంటారు. మార్కెట్ ధరలను బట్టి రైతులు ధర ప్రకటిస్తే, బేరమాడి కొనుగోలు చేస్తుంటారు. కొనుగోలు, అమ్మకాల్లో దళారులు లేకుండానే మార్కెట్ కొనుగోళ్లు సాగుతున్నాయి. కొనుగోళ్లకు హైదరాబాద్, కామారెడ్డి నుంచి వ్యాపారులు వస్తుంటారు. ఈ వింతైన రాత్రి మార్కెట్ మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో నిత్యం జరుగుతుంది.

చీకట్లో మార్కెట్ అనగానే ఏదో గుట్టుగా సాగే తప్పుడు దందా కాదండోయ్.. తూప్రాన్ పట్టణంలో అర్ధరాత్రి రైతులే నిర్వహించే కూరగాయల మార్కెట్ ఇక్కడ అన్నీ సస్తా అనేది ఇక్కడికొచ్చే కొనుగోలు దారుల అభిప్రాయం.

- తూప్రాన్



తూప్రాన్ మండలంలో రైతులు భారీగా కూరగాయల సాగు చేపడుతుంటారు. రైతులు పండించిన కూరగాయలను ఎర్రగడ్డ మార్కెట్‌కు ఎక్కువగా తీసుకెళ్తుంటారు. ఎర్రగడ్డ మార్కెట్‌లో ఈ ప్రాంత రైతులు చాలా మంది గుర్తింపుకార్డులతో అమ్మకాలు సైతం చేస్తుంటారు. ఎర్రగడ్డకు తీసుకెళ్లలేని రైతుల ఇక్కడిక్కడే అమ్మకాలు చేస్తుంటారు. ఇక్కడిక్కడే అమ్మకాలు చేసేందుకు పట్టణంలోనే రాత్రుళ్లలో జరిగే ఓ మార్కెట్ ఉంది. ఈ మార్కెట్ అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉ. 5 గంటల వరకు సాగుతుంది. హైదరాబాద్ పాతసిటీలో నిర్వహించే జుమ్మేరాత్ బజారు లాగే ఉంటుంది. ఆ మార్కెట్ గురువారం తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకే వారంలో ఒకేరోజు సాగుతుంది. కానీ, తూప్రాన్ మార్కెట్ నిత్యం అర్ధరాత్రుల్లో స్ట్రీట్‌లైట్ల వెలుతురులో సాగిస్తుంటారు. పట్టణంలో హైవేకు ఒక వైపు కూరగాయాల మార్కెట్ నిర్వహిస్తుంటారు. రైతులు అర్ధరాత్రి నుంచే రైతులు తాము పండించిన కూరగాయాలను ఆటోరిక్షాలు, మోటారు సైకిళ్లు, సైకిళ్లపై తూప్రాన్‌కు తీసుకొస్తారు. వ్యాపారులు సైతం అర్ధరాత్రే వచ్చి ఇక్కడ కొనుగోళ్లు చేస్తుంటారు. చుట్టు పక్క ఎవరింట్లో పెళ్లిళ్లయినా ఇక్కడినుంచే కూరగాయలు తీసుకెళ్తుంటారు. అంతేకాదు అనేక శుభకార్యాలకు హోటళ్లకు, చిరువ్యాపారులు ఇక్కడే కొనుగోలు చేస్తుంటారు. పట్టణంలో కూరగాయాల వ్యాపారం చేసుకునే వారందరూ రాత్రుల్లో విచ్చేసి కొనుగోలు చేసి ఉదయం అమ్మకాలు చేసుకుంటుంటారు. మార్కెట్ డిమాండ్‌ను బట్టి కూరగాయల రేట్లుంటాయి. రైతు తాను పండించిన కూరగాయలను తనకిష్టమొచ్చిన మార్కెట్ ధరకు అమ్ముకునే మార్కెట్ ఇదొక్కటే. ఏవైనా కూరగాయాలు తక్కువగా మార్కెట్‌కు వస్తే డిమాండ్ అధి కంగా ఉంటుంది. దళారుల్లేకుండా రైతులే అమ్మకాలు చేపట్టి, నగదు తీసుకెళ్తుంటారు. మార్కెట్ డిమాండున్న కూరగాయాలను రైతు తెస్తే ఎగబడి కొనుగోలు చేయడంతోపాటు, రైతును ఉక్కిబిక్కిరి చేస్తుంటారు. రైతు కొంచెం జాగ్రత్త వహిస్తే రాత్రి మార్కెట్‌లో అధిక ధరకు అమ్ముకోవచ్చు. ఈ రాత్రి మార్కెట్‌లో మేడ్చల్, మనోహరాబాద్, శివ్వంపేట, చేగుంట, చిన్నశంకరంపేట, నార్సింగి, రామాయంపేట, కామారెడ్డి ప్రాంతాల నుంచి విచ్చేసి కొనుగోలు చేస్తుంటారు. రాత్రి మార్కెట్ చూడాలంటే తూప్రాన్ పట్టణానికి విచ్చేసి ఓ లుక్కేయాల్సిందే.





శ్రీహరి కల్యాణం చూతము రారండి

• నేడు మెదక్‌లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం
• ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఏర్పాట్లు
• పార్టీలకతీతంగా శ్రీనివాస కల్యాణంలో పాల్గొనాలి: నిర్వాహకులు

మెదక్ అర్బన్: వేంకటేశ్వర కల్యాణ మహోత్సవం బుధవారం మెదక్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీనివాస కల్యాణ మహోత్సవం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఇప్పటికే వెంకన్న కల్యాణ మహోత్సవానికి తితిదే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మెదక్‌జిల్లాలో తొలిసారి నిర్వహిస్తున్న వేంకటేశ్వర కల్యాణానికి పెద్దఎత్తున భక్తులు హాజరవనున్నారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. కన్నుల పండువగా నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు మెదక్ జిల్లాలోని శ్రీవారి భక్తులు పాల్గొని కల్యాణమహోత్సవాన్ని తిలకించాలని నిర్వాహకులు కోరారు. శ్రీవారి కల్యాణమహోత్సవానికి ఉచిత ప్రవేశం, తీర్థప్రసాదాలు కూడా ఉచితంగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. తిరుమల నుంచి వేదపండిత బృందాలు, అర్చక స్వాములు మెదక్‌కు చేరుకున్నారు. వేద మంత్రోచ్ఛారణలతో పాటు శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన అన్నమయ్య సంకీర్తనలను నిర్వహించారు. తిరుమల ఆనంద నిలయంలో శ్రీవారి కల్యాణం ఏవైనంలో జరుగుతుందో అదే విధంగా మెదక్‌లోనూ జరగనుంది.



విలేకరులతో మాట్లాడుతున్న నిర్వాహకులు

పార్టీలకతీతంగా హాజరు కావాలి

రెండేళ్ల క్రితం మెదక్‌లో శ్రీనివాస కల్యాణం నిర్వహించాలని టీటీడీకి దరఖాస్తు చేశామని, అంతేకాకుండా ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని నిర్వాహకులు తెలిపారు. చంద్రబాబు ఆదేశంతో ఈ కల్యాణమహోత్సవ కార్యక్రమాన్ని మెదక్ జిల్లాలో నిర్వహించాలని నిర్ణయించారు. బుధవారం నిర్వహించనున్న కల్యాణమహోత్సవానికి పార్టీలకతీతంగా అందరూ హాజరు కావాలని వారు తెలిపారు. స్వామివారి కల్యాణంలో పాల్గొని ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు ప్రముఖ సిద్ధాంతి శాస్త్రుల కృష్ణమూర్తి, బట్టి జగపతి, కొండని సురేందర్‌గౌడ్, గంజి శ్రీనివాస్, వినోద్, వెంకటేశం, మచ్చేందర్‌నాథ్ కోరారు.



కలియుగ ప్రత్యక్ష దైవం

కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం చేయించడమే మానవ జీవనానికి పరమావధి. అని వేదాలు నిస్సంశయంగా వెల్లడిస్తున్నాయి. శ్రీనివాసుడి కల్యాణం తిలకించడం వల్ల సకల శుభాలు కలుగుతాయి. సకల సంపదలు సమకూరుతాయి. పరలోకంలో మహావిష్ణువు పదప్రాప్తి లభిస్తుంది. విశేషించి కలియుగంలో మానవులు అల్పమైన ఆయుష్షుతో, అనల్పమైన మందబుద్ధులై, అనేక రోగ పీడితులుగానూ, పాపకార్యాసక్తులుగా ఉన్నారు. కనుక శ్రీవారు కల్యాణచక్రవర్తియై కలియుగంలో విశేషంగా భక్తకోటిని కటాక్షిస్తున్నాడు. శ్రీనివాసుడు జగత్తుకు ఆనందం కలిగించి, లోకకల్యాణ కారకుడై ఏడుకొండలపై బాసిల్లుతున్నాడు. ఇహ జన్మలో సంతానం, ఉద్యోగ ప్రాప్తి, వివాహ యోగం, పదోన్నతులు, మహా పూజ్య పదవులు, గౌరవ ప్రతిష్టల వంటి కోరిన కోరికలు నెరవేరుతాయి

- శాస్త్రుల కృష్ణమూర్తి

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: **ఎ**
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: **డి**
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రొటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: పెరుగుదలకు ప్రొటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: **బి**

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: **సి**

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: **డి**

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: **బి**

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **696**
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **300**
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చువరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటొమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: **13**
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు
దరఖాస్తు ఫీజు: రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
 1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
 3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
 1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
 1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
 3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
 1) మొదటి చార్టర్ చట్టం - 1793
 2) రెండో చార్టర్ చట్టం - 1813
 3) మూడో చార్టర్ చట్టం - 1883
 4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
 1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
 1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
 3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
 1) నెహ్రూ
 2) సర్దార్ వల్లభాయ్ పటేల్
 3) సుభాష్ చంద్రబోస్
 4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
 1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
 1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
 3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
 1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
 1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
 1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
 3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1856 2) 1857
 3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
 1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
 3) విలియం బెంటింగ్
 4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
 1) రవీంద్రనాథ్ ఠాగూర్
 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
 3) సుభాష్ చంద్రబోస్
 4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయి?
 1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
 3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
 1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
 3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
 1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
 3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
 1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
 3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
 1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
 3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
 1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
 1) దాదాబాయి నౌరోజీ
 2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
 3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
 1) 1909 చట్టం 2) 1813 చట్టం
 3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
 1) లార్డ్ మెకాలే 2) మార్లే
 3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
 1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
 1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
 1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
 3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
 1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
 3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



 1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
 1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
 3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
 1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
 3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
 1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
 1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
 1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
 1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
 1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
 1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
 3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
 1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
 3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
 4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
 1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
 3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
 1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
 3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
 1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
 3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
 1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
 1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
 1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు			25) 1	34) 3	43) 3
1) 4	9) 3	17) 2	26) 1	35) 1	44) 1
2) 3	10) 3	18) 2	27) 3	36) 2	45) 3
3) 1	11) 2	19) 1	28) 2	37) 3	46) 3
4) 4	12) 3	20) 3	29) 2	38) 3	47) 2
5) 1	13) 2	21) 3	30) 1	39) 3	48) 2
6) 3	14) 2	22) 4	31) 2	40) 3	49) 1
7) 2	15) 2	23) 4	32) 4	41) 1	50) 3
8) 3	16) 1	24) 4	33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 30

బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5

అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.

వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: ఏడాది

ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 128

పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 24

డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2

టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3

అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.

ట్రైనింగ్: ఏడాది

స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.

ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14

చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 46

పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.

వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.

ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న

వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562

వెబ్‌సైట్: www.jntbgri.res.in

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె డి డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్

PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్

PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్

PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట

PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్

INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ

BIG Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

BIG Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్

Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి

ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్

ASIAN రాధిక ఎ/సి - కాప్రా

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్

Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్

BVK MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్

ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

S2 ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

SVC సంగీత 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి

శ్రీరాములు 70 ఎ/సి - మూసాపేట

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట

టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్

సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్

శివ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

షా 70 ఎంఎం ఎ/సి - చింతల్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి

SVR శివశక్తి 70 ఎంఎం - కాప్రా

భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట

విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం

గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ

BR హైటెక్ 70 ఎంఎం - మాదాపూర్

రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్

SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు

సాయిరాజా 70 ఎంఎం - ముషీరాబాద్

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర

శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ

కృష్ణ సినిమా ఎంఎం ఎ/సి - నాగారం

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్

జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం


కృష్ణ సినిమా 70 ఎ/సి - ఆలియాబాద్

మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - మహేశ్వరం

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



ASIAN CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN షా షహెన్‌షా - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
సంపూర్ణ 70 ఎంఎం ఎ /సి - వనస్థలిపురం
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా
శ్రీరామ 70 ఎంఎం - బహదూర్‌పుర
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
వైజయంతి 70 ఎంఎం - నాచారం
అలంకార్ 70 ఎంఎం - లంగర్‌హౌజ్
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ
సెన్సేషన్ ఇస్నోమ్మియ - ఖైరతాబాద్
యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో



నెమళ్ల కనువిందు



కొండాపూర్ మండలం మల్లేపల్లి, గొల్లపల్లి, మునిదేవునిపల్లి గ్రామాల మీదుగా వెళ్తుంటే రహదారి పక్కనే నెమళ్లు కనువిందు చేస్తున్నాయి. 65వ నంబర్ జాతీయ రహదారిపై ఉన్న మల్కాపూర్ క్రాస్ రోడ్డు నుంచే ఈ ప్రాంతాలకు ప్రజలు వెళ్తుంటారు. వ్యవసాయ క్షేత్రాల్లో అక్కడక్కడా వందల సంఖ్యలో ఉండే నెమళ్లు అడపాదడపా పురివిప్పి నాట్యం చేయడం, పోట్లాడుకోవడం ఈ దారిగుండా వెళ్లే చూపరులను ఆహ్లాదపరుస్తోంది.

- స్టాఫ్ ఫోటోగ్రాఫర్, సంగారెడ్డి



అడుగేస్తే నరకమే..!

● రోడ్లన్నీ బురదమయం

మెదక్: జిల్లా కేంద్రంగా మెదక్ పట్టణం ఆవిర్భవించాక పట్టణ రూపురేఖలు మారుతాయనుకుని గంపెడాశలు పెట్టుకున్న ప్రజానీకానికి బురదరోడ్లు.. చెత్తాచెదారాలు.. ఎన్నడూ లేని విధంగా తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండలాల నుంచి ప్రజలు, లీడర్లు, అధికారులు పలు పనులతో మెదక్‌కు వస్తుండడంతో ట్రాఫిక్ కూడా అధికమైంది. సౌకర్యాలు మెరుగవకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పట్టణ నడిబొడ్డులోని రాందాస్ చౌరస్తా వద్ద పట్టణ పోలీసులు బస్టాప్ ఏర్పాటు చేశారు. రహదారి పక్కన గుంతలను పూడ్చడానికి మట్టి పోశారు. దాంతో చిన్న వర్షానికే దారంతా బురదమయంగా మారిపోతుంది. అడుగు తీసి అడుగు వేయడానికి వీల్లేనంత చిత్తడిగా మారడంతో ద్విచక్రవాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. బస్సుల్లో నుంచి ప్రయాణికులు దిగడానికి నరకయాతన అనుభవిస్తున్నారు. ద్విచక్రవాహనాలు అదుపు తప్పి బురదలో పడుతున్నాయి.

ప్రజల దుస్థితి ఏ నేతకూ పట్టదు



మెదక్ పట్టణంలో రోడ్లు ధ్వంసమై ప్రయాణించేందుకు వీల్లేకుండా ఉన్నా నేతలకు పట్టింపు లేకుండా పోయింది. అధికారులూ పట్టించుకోరు. చిన్నపాటి వర్షానికే పట్టణ రహదారులన్నీ బురదమయమైపోతున్నాయి. రాందాస్ చౌరస్తా వద్ద బస్టాప్ ప్రాంగణంలో స్టోన్‌డస్ట్ బదులు మట్టి పోయడం అధికారుల నిర్లక్ష్యమే.

- ఖాలేద్, ట్యాక్సీ డ్రైవర్



రాందాస్ చౌరస్తా వద్ద బురదమయమైన బస్టాప్ ప్రాంగణం



ఎండుతున్న మినీ ఉద్యానవనం !

● కలెక్టరేట్ ఆవరణలో ఇదీ దైన్యం



సంగారెడ్డి కలెక్టరేట్ ఆవరణలోని ముందు భాగాన గతంలో ఏర్పాటు చేసిన మినీ ఉద్యానవనానికి నీటిని సరఫరా చేయకపోవడం వల్ల ఎండిపోతున్నది. కలెక్టరేట్ ఆవరణలోకి రాగానే ఈ ప్రాంతంలో పచ్చనిగడ్డి, ఆకర్షణీయమైన చెట్లతో వేసవిలోనూ ఆహ్లాదకరంగా ఉండేది. చెట్లు, గడ్డి ఎండి పోకుండా ఉండేందుకు స్పింక్లర్ల ద్వారా నీటిని సరఫరా చేసే వ్యవస్థ కూడా ఉన్నది. అయితే కలెక్టరేట్ నిర్వహణను పరిశీలించే సిబ్బంది పట్టించుకోకపోవడంతో కొద్దిరోజులుగా నీటిని సరఫరా చేయడం లేదు. కొద్దిరోజులుగా మండుతున్న ఎండలకు తోడు నీటి సరఫరా లేని కారణంగా ఈ ప్రాంతంలోని విలువైన గడ్డి ఎండుముఖం పట్టింది. ఇక గత జూన్‌లో జరిగిన అవతరణ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్పెట్లను తీసేవారే లేకుండా పోయారు. వీటిని అప్పట్లో కలెక్టరేట్ ఆడిటోరియం నుంచి తెచ్చి వేశారు. ఇప్పుడవి ఆవరణలోని ఫుట్‌పాత్‌లపై చిందరవందరగా పడి ఉండడం కలెక్టరేట్ నిర్వహణకు అద్దం పడుతున్నది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి